స్థాపితము 1919 రిజిస్టర్ నెం. ఎ 22

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 51 : : హైద్రాబాద్, శనివారం 25-2-1961 : : 4 పేజీలు: 7 నయాపైసలు

101346

స్వర్గీయ కృష్ణస్థానే డా॥ డి. ఎస్. కొఠారీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

కీ. శే. డాక్టర్ వి.ఎస్. కృష్ణ స్థానంలో విశ్వవిద్యాలయాల గ్రాంటుల సంస్థ అధ్యక్షులుగా డాక్టర్ డి. ఎస్. కొఠారీని భారత ప్రభుత్వం నియమించింది. డా॥ కొఠారి ప్రస్తుతం ఢిల్లీ విశ్వవిద్యాలయంలో భౌతిక విజ్ఞాన శాఖ అధ్యక్షులుగానూ, అధిపతిగానూ, భారత ప్రభుత్వం రక్షణమంత్రిత్వశాఖలో విజ్ఞాన విషయాల సలహాదారుగానూ, పరిశోధనల, అభివృద్ధి విషయాల సలహాసంఘం అధ్యక్షులుగానూ పనిచేస్తున్నారు. 1963 లో జరిగే భారత సైన్సు కాంగ్రెసు మహాసభకు జనరలధ్యక్షులుగా ఆయన ఎన్నికైనారు. ఆయన రచించిన "మ్యాక్లియర్ ఎక్స్‌ప్లోజన్స్" అనే పుస్తకాన్ని భారత ప్రభుత్వ ప్రచురణల శాఖవారు ప్రచురించారు.

బస్‌రూట్ల వ్యవహారంపై సుప్రీంకోర్టుకు అపీల్

హైద్రాబాద్, ఫిబ్రవరి 24

గుంటూరు జిల్లాలో బస్సు రూట్ల జాతీయకరణ పథకంపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పుగురించి సుప్రీంకోర్టుకు అపీలుచేసుకోడానికి రాష్ట్రప్రభుత్వం అనుమతినికోరింది. నేడు కాంగ్రెస్ శాసనసభా పార్టీలో కొందరు విద్యామంత్రి రాజీనామాను గురించి చర్చించదలచగా పార్టీ నాయకుడు అవ్యవహారం ఇంకా కోర్టులోనే ఉన్న వ్యవహారంగా పరిగణించాలనిచెప్పి పై అంశం తెలిపారు. బడ్జెట్ ప్రసంగంపత్రికల్ని పత్రికలవారికిముందుగాఅందజేసినందుకుకూడా ఒక సభ్యుడు ఆక్షేపణ తెలిపారట.

రాష్ట్రావసరాలు తీరితేనే మిగులు జలాల పంపిణీ ప్రస్తావన

వచ్చే యేడాదినుండి సార్వజనిక నిర్బంధోచిత విద్యాపథకం

రాష్ట్ర శాసన సభలో బిల్లు ఏకగ్రీవామోదం

ఇందు నిమిత్తం తలిదండ్రుల్ని ఇబ్బంది పెట్టడం జరుగదని విద్యామంత్రి హామీ

హైద్రాబాద్, ఫిబ్రవరి 24

ఆంధ్రప్రదేశ్‌లో సార్వజనిక నిర్బంధోచిత విద్యను వచ్చే యేడాదినుండి ప్రవేశపెట్టడానికి ప్రభుత్వము అభిలషిస్తున్నదని ఈవేళ శాసనసభలో విద్యామంత్రిఎ శ్రీస్.బి.పి.పట్టాభిరామారావు ప్రకటించారు.

రాష్ట్రంలో 6-11 వయో వర్గంలో ఉండే పిల్లలకు నిర్బంధోచిత విద్యా పథకం అమలుపరిచే బిల్లుపై చర్చకు జవాబిస్తూ శ్రీపట్టాభి రామారావు ఈ ప్రకటనచేశారు. ఈపథకం మూడో ప్రణాళికాంతానికి పూర్తిగా అమలు జరుగుతుంది.

మంత్రి ప్రసంగానంతరం బిల్లు ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

నిర్బంధోచిత విద్యాపథకం అమలుపరిచేప్పుడు అధిక వ్యయాన్ని నివారిస్తూ టీచర్ల కొరతనుండి తట్టుకునేందుకు గాను పాఠశాలల్లో షిఫ్టుల పద్ధతిని అనుసరించాల్సిందిగా చర్చ సందర్భంగా పలువురు సభ్యులు సూచించారు.

షిఫ్టులపద్ధతివల్ల విద్యాస్థాయి పడిపోతుందని రెండు షిఫ్టుల్లోనూ ఒకే ఉపాధ్యాయుడు పనిచేయాల్సివస్తే అతడు బోధనపట్ల సామర్థ్యం చూపజాలక పోతాడనీ మద్రాసు రాష్ట్రములో యీపద్ధతి అమలుపెట్టిచూసి తరుపాత వదులుకున్నారనీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య అన్నారు. ఈపథకం అమలుపరిచే ముందుగా హరిజనుల ఆర్థిక సంపత్తి పెంపొందించాలనీ లేకుంటే యీపథకంవల్ల వారికి లాభముండదనీ శ్రీ వేముల కూర్మయ్య(కాం) అన్నారు. టీచర్ల సర్వీసు పరిస్థితులన్నీ అభివృద్ధి పరిచి ముందుగా పాఠశాల భవనాలు తగినంత మంది టీచర్ల సంఖ్య సమకూర్చుకొనిదే యీపథకం అమలు సరచడం కష్టమౌతుందని శ్రీవావిలాల గోపాలకృష్ణయ్య (స్వ) అన్నారు

ప్రాథమిక పాఠశాలల్లోని పిల్లలందరికీ మధ్యాహ్న భోజన సదుపాయాలు కలిపించాలని పలువురుసూచించారు. షెడ్యూల్డుతరగతులు కులాల వారి పిల్లలకు ఉచితంగా పలకలు పుస్తకాలూ సప్లయిచేయాలని ఒకరు సూచించారు.

విద్యార్థులకు వినోద కార్యక్రమాలకు సౌకర్యాలుండాలని శ్రీ ఆర్. ఎస్.ఎస్. దొర (కాం) కోరారు. సమాజంలోని తేడాలను మర్చిపోవడానికి తొలగించడానికి అనువుగా విద్యార్థులకు యూనిఫారాలు సప్లయి చేయాలని శ్రీఐవ్యమాణయ్య (స్వ). ప్రతిపాదించారు. ఆర్థిక స్తోమత లేని వారి పిల్లలకు యూనిఫారాలు వస్త్రింపకుండా చూడాలని శ్రీ పి. గోపాలరెడ్డి (కాం) కోరారు.

విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు జవాబిస్తూ నవభారతనిర్మాణానికి భవిష్యత్పౌరుల్ని తయారుచేయాలన్నదే యీబిల్లు ఉద్దేశమనీ యిందు నిమిత్తంతలిదండ్రుల్ని ఇబ్బందిపెట్టడం ఉండదనీ చెప్పారు. ఎల్లరూ సహకరించాల్సిందిగా ఆయన విజ్ఞప్తిచేశారు.

బిల్లు అంశాలను ధిక్కరించే తలిదండ్రులపై విధించే జరిమానాను తగ్గిస్తూ ప్రభుత్వంతెచ్చిన 2 సవరణలు ఆమోదించిన అనంతరం బిల్లు ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

ఈవేళ శాసన సభలో కొద్దిపాటి చర్చ అనంతరం ఆంధ్ర ప్రదేశ్ (తెలంగాణప్రాంత) జాగీర్ల(క్యూనేషన్) రెగ్యులేషన్ బిల్లు కూడా ఆమోదింపబడింది.

బిల్లుపైచర్చకు జవాబిస్తూ రెవెన్యూ మంత్రి శ్రీకొండా వెంకటరంగారెడ్డి మాజీ జాగిర్దార్లందరికీ యీ బిల్లు ద్వారా నష్టపరిహారాలిస్తూ ఉండబోమనీ యిక వేరేజీవనోపాధి లేనివారికి వయో వృద్ధులకు, వికలాంగులైన వారికి మాత్రమే ప్రభుత్వ చెల్లింపులు ఉంటాయనీ వివరించారు. మాజీ జాగిర్దార్లకు నష్టపరిహారం చెల్లింపు 1980 మార్చి 31తో ఆపివేశారు. ఆ విమ్మట కూడా 60 సంవత్సరాల పైబడిన వారికి, వితంతువులకు, వికలాంగులకు అప్పుడిస్తున్న ధనంగాని లేదా నెలకు 25 రూపాయలుగాని (ఏదితక్కువైతే అది) ఇవ్వడానికి యీ బిల్లు ఉద్దేశించబడింది. దీనివల్ల ప్రభుత్వానికి 2.55 లక్షలు ఏటా ఖర్చు ఉంటుంది.

యు. పి- మంత్రివర్గంపై విశ్వాస ప్రకటన

లక్నో, ఫిబ్ర 24

ఉత్తరప్రదేశ్‌లో శ్రీ చంద్రభానుగుప్త మంత్రివర్గం పైప్రతిపక్షాలు తెచ్చిన అవిశ్వాస తీర్మానం అనుకూలముగా 91 ఓట్లు, ప్రతికూలముగా 288 ఓట్లు వచ్చి వీగిపోయింది.

కేంద్ర సిబ్బంది సమ్మె కేసులు

రాష్ట్ర ప్రభుత్వంచే 48 కేసుల ఉపసంహారణ

హైద్రాబాదు, ఫిబ్ర 24

గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె కారణంగా దానిలో పాల్గొన్నవారిపై పెట్టబడ్డ కేసులలో రైల్వే సిబ్బందికి చెందిన 42 కేసులు, తంతి తపాలా శాఖకు చెందిన ఒక కేసును రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకొన్నట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం యీ కేసులే తేలకుండా నిలిచివున్నవి.

కోర్టుకూడ యీ 48గుర్రిని విడుదల చేయవలసిందని ఉత్తర్వు లిచ్చింది.

సమ్మె సాగిన కాలంలో రైల్వే సిబ్బంది సంస్థ కార్యాలయ ఆవరణలో జరిగిన గలాటా కారణాన 42 మందిని నిర్బంధంలోకి తీసుకొని కేసులుపెట్టటం జరిగింది.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంస్థల సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి ప్రభుత్వం యిప్పుడు తీసుకొన్న నిర్ణయాన్ని హర్షిస్తూ ఒక ప్రకటన చేశారు. దానలో తంతి తపాలా శాఖకు చెందిన 18 మందివి లోగడ విధించిన సస్పెన్షన్ ఉత్తర్వులు యింకా అమలులోనే వున్నాయని వాటిని కూడ ప్రభుత్వం గమనించి పరిష్కరించగలదని ఆశిస్తున్నామన్నారాయన.

మే 8న కేంద్ర ప్రభుత్వ సెలవు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

రవీంద్రనాథటాగూర్ శతతమ జయంత్యుత్సవం - మే 8వతేదీ-నాడు కేంద్రప్రభుత్వం సెలవు ప్రకటించింది.



రాష్ట్ర సమాచారశాఖ ఆధ్వర్యాన నిర్వహింపబడిన పత్రికా ప్రతినిధుల ప్రథమ రాష్ట్ర దర్శన యాత్రలో విలేఖరుల బృందం ప్రఖ్యాత హంపీ విజయనగర సామ్రాజ్య శిథిలాలను సందర్శించారు. హజార రాముని దేవాలయంవద్ద తీయబడిన చిత్రం

లోకసభలో మంత్రుల వాగ్యుద్ధం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

భారతీయ కర్షక బ్యాంకు ఏర్పాటును గురించి యీవేళ లోకసభలో సహకార సమాజాభివృద్ధి శాఖల మంత్రి శ్రీ ఎస్. కె. డే, వ్యవసాయ మంత్రి డా॥ పంజాబ్‌రావు దేశముఖ్‌లు వాగ్యుద్ధం జరుపుకున్నారు. లోక సభ చరిత్రలో అపూర్వమైన యీ మంత్రుల సంఘర్షణ సభ్యులకు ఆశ్చర్యాన్ని కలిగించింది.

శ్రీ ఎస్. కె. డే, లోక సభలో యీ కర్షక బ్యాంకు విషయం రిజర్వు బ్యాంకుతో సమాలోచించిన విమ్మట ఆ బ్యాంకుతో కర్షకులకుగాని ప్రభుత్వానికిగాని సంబంధించి ఉండడం కర్షకుల ప్రయోజనాల దృష్ట్యా మంచిదికాదని నిర్ణయించబడినట్లు చెప్పగా డా॥ దేశముఖ్ ఆ బ్యాంకు ఏర్పాటు అవసరమనీ దేశానికి ప్రయోజనకరమనీ భావిస్తున్నానన్నారు

కర్షక బ్యాంకు ప్రోత్సాహకుడుగా నిడైరెక్టరుగాని ఎవరైనా మంత్రిగా ఉన్నారా అని శ్రీ మహావీర్ త్యాగి ప్రశ్నించడంతో విచిత్ర పరిస్థితి ఏర్పడింది. అప్పుడు శ్రీ డే యీ విషయాలన్నీ ఆలోచించిన విమ్మటనే కర్షక బ్యాంకు ఏర్పాటు అభిలషణీయం కాదన్న నిర్ణయానికి ప్రభుత్వం వచ్చిందన్నారు. అయితే డైరెక్టరుగా ఉండే ఆ మంత్రి ఎవరని ఒక ప్రతిపక్ష సభ్యుడు ప్రశ్నించారు. ప్రభుత్వం అనిధంగా ఆలోచించలేదనీ మంత్రి అనధికార హోదాలో నిర్వహించే పదవి దృష్టితో యీ సమస్య చర్చించబడలేదనీ శ్రీ డే అన్నారు. ఈ అనుబంధ ప్రశ్నల పరిధి తన మంత్రిత్వ శాఖకు చెందినదని ఆహార మంత్రి శ్రీ పాటిల్ జోక్యం కలిగించుకున్నారు. అప్పుడు శ్రీ త్యాగి, శ్రీ నాథ్‌పాయ్‌లు స్పీకర్‌ను ఉద్దేశించి ఒక మంత్రి మరో మంత్రిని ఎదుర్కొంటున్నప్పుడు సభవారికి సాయపడాల్సిందిగా కోరారు. ఆ మీదట స్పీకర్ మంత్రి డా॥ దేశముఖ్‌కు యీబ్యాంకుతో ఏమి సంబంధమో తెలుపాలని సభ్యులు కోరుతున్నారన్నారు. డా॥ పంజాబ్‌రావు దేశముఖ్ తాను తనఅనధికార హోదాలో కర్షకబ్యాంకు నమోదు కావడానికి తానే బాధ్యుడనని అన్నారు. శ్రీ బ్రిజ్‌రాజ్‌సింగ్, శ్రీ నాథ్‌పాయ్‌లు యిలా మంత్రిత్వ శాఖల మధ్య అభిప్రాయ భేదా లేమిటని ప్రశ్నించారు. స్పీకర్ వివరిస్తూ డా॥ దేశముఖ్ తాను అధికార హోదాలో కర్షకబ్యాంకుతో సంబంధించి ఉన్నట్లు పేర్కొనలేదు కాబట్టి అది మంత్రుల మధ్య అభిప్రాయ భేదం కాదన్నారు. అయినా యీభేదాల్ని తమలోతాము పరిష్కరించుకోవాలిగాని సభలో బయలు పెట్టరాదని స్పీకర్ సలహా ఇచ్చారు.

డా॥ కాశేశ్వరరావుకు స్వల్పంగా గుండెపోటు

ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స

హైద్రాబాద్, ఫిబ్ర 24

ఆంధ్రప్రదేశ్ విధానసభాధ్యక్షులు పద్మభూషణ్ డా॥ అయ్యదేవరకాశేశ్వరరావుకు నిన్న స్వల్పముగా గుండెపోటుకు గురి అయినారు. ఆయనను ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో చేర్చి చికిత్స చేస్తున్నారని తెలుస్తున్నది. ఈ రోజున అందిన వార్తలను బట్టి శ్రీ కాశేశ్వరరావు ఆరోగ్య పరిస్థితి ప్రోత్సాహకరముగా వున్నట్లు తెలుస్తున్నది.

రాష్ట్రపతిచే బుద్ధజయంతి విహారం సందర్శన

న్యూఢిల్లీ, ఫిబ్ర 24

ఇక్కడకు నైరుతిమూలలో అప్పర్ రిడ్జిరోడ్డులోగల బుద్ధజయింతి విహారాన్ని రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ 22వతేదీన సందర్శించారు. అక్కడ ఒక అరగంటసేపు గడిపారు.

కేంద్ర నిర్మాణ, గృహనిర్మాణ, సరఫరాశాఖమంత్రి శ్రీ కె.సి.రెడ్డి, ఉపమంత్రి, శ్రీ అనిల్ కె. చందా రాష్ట్రపతికిస్వాగత చెప్పారు. ఆయన వెంటవుండి విహారంచూపించారు. ఈ విహారం పటాలనూ, ఛార్టులనూ, నమూనాలనూ, బుద్ధదేవునికి నిర్మించతలపెట్టిన స్మారకచిహ్నం నమూనానూ, ఆయనశ్రద్ధగాపరిశీలించారు.

ఈనిర్మాణంలో మొదటిదశలోపని పూర్తయిందని కేంద్రమంత్రి రాష్ట్రపతికి చెప్పారు. ఇది అత్యంత మనోహరమైన దృశ్యమని రాష్ట్రపతి అభివర్ణించారు చుట్టుప్రక్కల ప్రాంతాలనుకూడా కలిపి యీవిహారం విస్తీర్ణాన్ని దాదాపు 400 ఎకరాలకు పెంపొందించాలని తలపెట్టారు.

కళాభివృద్ధికి అందరూ దోహదం చేయాలి

కృష్ణలీల నాటిక ప్రదర్శనలో ముఖ్యమంత్రి ఉద్బోధ

హైద్రాబాదు, ఫిబ్రవరి 24

న్యూఢిల్లీ నాట్య బాలెట్ కేంద్ర బృందంచే పబ్లిక్ గార్డెన్స్‌కు చెందిన చైనీస్ గార్డెన్‌లో మొన్న రాత్రి కృష్ణలీల నృత్యనాటిక ప్రదర్శించబడింది. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దామోదరంసంజీవయ్య కార్యక్రమానికి అధ్యక్షతవహిస్తూ యిలాటి కార్యకలాపాలు అభివృద్ధిచెందడానికి ఆర్థిక సహాయం అవసరమని పేర్కొంటూ అందరూ కళ ప్రగతిప్రధానపురోగమించుటకు దోహదంచేయాలనివిజ్ఞప్తి చేశారు.

నాటిక ప్రదర్శనానికి ముందు దీనిలో నటించే కళాకారులను కేంద్ర దర్శకులుశ్రీమతికమలాలాల్ ముఖ్యమంత్రికి పరిచయం చేశారు

అసెంబ్లీలో సమాచార మంత్రి స్పష్టీకరణ

హైద్రాబాద్, ఫిబ్రవరి 24

కృష్ణా,గోదావరి నదుల అధిక జలాలను మద్రాసు రాష్ట్రమునకు ప్రత్యేకించు ప్రశ్న ఆంధ్రప్రదేశ్ అవసరాలు తీరినతర్వాతనే పరిశీలింపబడునని నేడు ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రశ్నోత్తర సమయంలో ప్రణాళిక, సమాచారమంత్రి శ్రీపిడతల రంగారెడ్డి చెప్పారు.

ముఖ్యమంత్రి స్థానే ప్రశ్నోత్తర సమయంలో సమాధానమిస్తూశ్రీరంగారెడ్డి ఇంకా ఇలాఅన్నారు.

"ఒక వేళ కృష్ణా, గోదావరీనదుల నీరు యేమైనా అధికంగా యుంటే దానిని మద్రాసు రాష్ట్రప్రయోజనాలకు వినియోగించు విషయం దక్షిణ ప్రాంతీయ మండలంద్వారా కొద్ది పాటు చర్చింపబడింది. ఈవిషయమై అంతిమ నిర్ణయం చేయుటకు ముందు సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం యీవిషయమై ఎట్టిఅభిప్రాయాలూ తెలుపలేదు."

అంతర్ రాష్ట్రీయనదుల జలముల వినియోగ విషయంలో మహారాష్ట్ర, మైసూర్‌తో ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న వివాదంలో ఆంధ్రప్రదేశ్‌ను సమర్థిస్తూ మద్రాస్ హోంమంత్రి శ్రీభక్తవత్సలం ఒక పత్రికా ప్రకటన చేశారని ఒక అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీరంగారెడ్డి చెప్పారు.అయితే యీవిషయంలో మద్రాస్ ప్రభుత్వపరంగా యెట్టి సమాచారమూ అందలేదని ఆయన తెలిపారు.

ఇంకో ప్రశ్నకు సమాధానమిస్తూ నదీ జలాల విషయమై యెట్టి నిర్ణయం చేయబడినా ముందు శాసనసభ అనుమతి తీసుకోబడగలదని శ్రీరంగారెడ్డి అన్నారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక ఇంజనీర్ శ్రీవెంకట కృష్ణఅయ్యర్‌ను యీవిషయంలో ఒక నివేదికను సిద్ధం చేయుటకు కోరగా వారు అట్టినివేదికను సిద్ధంచేసి సమర్పించారని, నివేదిక అందిన పిదప దక్షిణ ప్రాంతీయ మండలం సమావేశం కానందున మండల సమావేశంలో దానినిచర్చించినప్రశ్నే ఉత్పన్నం కాదని శ్రీరంగారెడ్డి తెలిపారు. నివేదిక అధిక జల విషయం పేర్కొనేలేదు. ఆంధ్రప్రదేశ్‌లో పెక్కు ప్రాజెక్టులు ప్రస్తుతం ఉన్నవనీ ఇంకా పెక్కు ప్రాజెక్టులు తలపెట్టబడినవని. అందువల్ల నీటిని యితర రాష్ట్రాలకు ఇచ్చుట కష్టమనిమాత్రం పేర్కొన్నారు." అని శ్రీరంగారెడ్డి మరో ప్రశ్నకు సమాధానమిచ్చారు

రెవిన్యూ శాఖలో పనిచేయుచున్న 17 గురు షెడ్యూల్డ్ కులాలకు చెందిన అప్పర్ డివిజన్‌క్లర్కులు 1950 మంది 60 వరకు వివిధ జిల్లాలలో డిప్యూటి తహసీలుదార్లుగా ప్రమోట్ చేయబడినారని ఉపముఖ్యమంత్రి శ్రీకొండా వెంకట రంగారెడ్డి శ్రీ శ్రీ నివాసరావుకు తెలిపారు.

సాధారణ నిబంధనల 22 వసూత్రం క్రింద యోగ్యులయిన అభ్యర్థులే డిప్యూటి తహసీలుదారు పదవులకు ఎన్నుకోబడుతారు. అర్హులైన అభ్యర్థులను ఆ పదవులకు ప్రమోట్ చేయు విషయంలో అవి సడలించబడుతాయని ఆయన చెప్పారు.

నెల్లూరు జిల్లా సూళ్ళూరుపేట తాలూకాలో యిప్పటివరకు తక్కావీ అప్పుక్రింద రు. 10,69,219; భూమి పన్నుక్రింద రు. 7,26,311:51 ప్రభుత్వమునకు రావలసిఉందని, 1959-60 లో తక్కావీ ఋణం క్రింద రు. 91,875 భూమి పన్నుక్రింద రు. 3 68,518 51 వసూలు చేయబడినాయని శ్రీ ముస్వామికి ఉపముఖ్యమంత్రి తెలిపారు.

1959 - 60 లో 1074 ఋణ సంఘాలు రిజిస్టరు చేయబడినవని, 1959 డిసెంబర్ మాసాంతమునకు మొత్తం 11,935 సంఘాలు రిజిస్టరు చేయబడినవని, 1958 - 59 లో మొత్తం 118 సంఘాలు రద్దు చేయ బడినవని సహకారమంత్రి శ్రీచంద్రమౌళి శ్రీవిశ్వేశ్వరరావుకు చెప్పారు.

మెదక్ జిల్లా సిద్దిపేట గ్రామీణ బ్యాంకు కార్యదర్శి గత సంవత్సరం బ్యాంకు సభ్యులతో రు. 550 ప్రోగు చేసి బ్యాంకులో జమ చేయక దుర్వినియోగం చేసిన మాట వాస్తవమేనని. మెదక్ సహకార సంఘాల డిప్యూటి రిజిస్ట్రారు కార్యదర్శిపై చట్టరీత్యా చర్య తీసుకొనుటకు, డబ్బును తిరుగ రాబట్టుటకు ప్రయత్నించుచున్నాడని శ్రీ అనంతరెడ్డి అడిగినప్రశ్నకుమంత్రి సమాధానమిచ్చారు.

శ్రీ వేమయ్యప్రశ్నకు సమాధానమిస్తూ సాంఘిక సంక్షేమ మంత్రిణి శ్రీమతి మాసూమాబేగం విశాఖపట్టణం, గుంటూర్, కర్నూలులందలి మూడు లోధనావైద్యశాలలందు తప్ప రాష్ట్రమందు మరే వైద్యశాలలోకూడ అసెంట్లు లేవని. ఇతర వైద్యశాలలందు అట్టివారిని నియమించు ఉద్దేశం ప్రభుత్వమునకు లేదని తెలిపింది.

పురుషనర్స్ శిక్షణ నాపుటకు గల కారణాలను వివరిస్తూ యీ శిక్షణకై స్త్రీలు తగు సంఖ్యలో లభించనపుడు పురుషులకు యివ్వబడిందని, యిపుడు స్త్రీలు అధిక సంఖ్యలో యీ శిక్షణ పొందుటకు ముందుకువచ్చుచున్నందున పురుషులకుశిక్షణనిచ్చుట ఆపబడిందని ఆమె శ్రీ వెంకటరెడ్డి అడిగినప్రశ్నకు సమాధానముగా చెప్పారు.

బొంబాయిలో ఆంధ్రప్రదేశ్ న్యాయమూర్తి శ్రీ రామచంద్రరావు మృతి

బొంబాయి, ఫిబ్రవరి 24

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తాత్కాలిక న్యాయమూర్తి శ్రీ యం. యస్. రామచంద్రరావు గతసాయంత్రం బొంబాయిలోని తాతా మెమోరియల్ ఆస్పత్రిలో మరణించారు. వీరివయస్సు 57 సంవత్సరాలు.

ఆయన కొద్దిరోజుల క్రిందట చికిత్స నిమిత్తం వైద్యాలయంలో చేరారని తెలుస్తున్నది.

శ్రీ రామచంద్రరావు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు యేర్పడిన తర్వాత ప్రభుత్వన్యాయవాదిగా వ్యవహరించి యీమధ్యనే న్యాయమూర్తి పదవి నధిష్ఠించారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టుశ్రద్ధాంజలి

న్యాయమూర్తి శ్రీ ఎం. ఎస్. రామచంద్రరావుబొంబాయిలోఆకస్మికముగా నిన్న సాయంత్రం మరణించినందుకు నేడు ఉదయం ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో సంతాపం ప్రకటిస్తూ ఆయన గౌరవార్థం న్యాయస్థానకార్యకలాపాలు నిర్వహించకుండా మర్నాటికి వాయిదా వేయటం జరిగింది.

ఈరోజు ఉదయం హైకోర్టులో న్యాయమూర్తులంతా సమావేశమై వుండగా అడ్వకేట్ జనరల్ శ్రీ దువ్వూరి నరసరాజు న్యాయమూర్తి శ్రీ రామచంద్రరావు మరణాన్ని గురించి పేర్కొంటూ ఆయన న్యాయంకొరకు చేసిన కృషిని ప్రస్తావించి యీఆకస్మిక మరణవార్త అందరిని దిగ్భ్రమకలిగించిందన్నారు. శ్రీ నరసరాజు చెప్పిన అంశాలలో ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి యేకీభవిస్తున్నానన్నారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు శ్రీ రామచంద్రరావు మరణానికి విచార సూచకముగా మౌనాన్ని పాటించారు.

వ్యాగెన్ల లోపంవల్ల బొగ్గుకొరత

లోకసభలో ప్రధాని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్ర 24

ప్రస్తుతం దేశంలోనిబొగ్గుకొరతకు బాధ్యతఎవరిది? ఇంధనశాఖవారు లోపం రైల్వేలదంటున్నారు, రైల్వే శాఖవారు మాత్రం తాము కావలసిన వ్యాగన్‌లు సప్లయిచేస్తూనే ఉన్నామంటున్నారు.

నిన్న ప్రధానినెహ్రూలోకసభలో యీసమస్యను ప్రస్తావించి తీవ్రమైన రవాణాసౌకర్యాలలోపంవల్లనే బొగ్గుకొరత ఏర్పడిందనీ వాగ్గయిదులెల్లో వ్యాగన్లు సిద్ధంకాగలవు కనుక సమస్య పరిష్కారం కాగలదనీ అన్నారు.

రు. 60వేల విదేశీమారకద్రవ్యం దలైలామాకు చెల్లింపు

న్యూఢిల్లీ, ఫిబ్ర 24

గత రెండుసంవత్సరాలలో నాలుగు పర్యాయాలు దలైలామాకు విదేశీ మారకంలో మొత్తం రు. 60,000 చెల్లింపబడినవని విదేశీ వ్యవహారాల మంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదత్ అలీఖాన్ నిన్న లోకసభలో వ్రాశిమూలకంగా యిచ్చినసమాధానంలో తెలిపారు.

పంత్ ఆరోగ్య స్థితి ఆందోళనకరమే

అపస్మార స్థితి నుండి కేంద్ర హోం మంత్రి ఏమీ తేరుకోలేదు

న్యూఢిల్లీ, ఫిబ్ర 24

కేంద్ర హోంమంత్రి ఆరోగ్య పరిస్థితి నేడంతకూడా చాలా ఆందోళనకరంగానే ఉంది. ఆయనకు చికిత్స చేస్తున్న డాక్టర్లు పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రి డా॥ బి.సి. రాయ్‌తో అనుక్షణం ఫోన్ ద్వారా సంప్రదిస్తూనే ఉన్నారు.

సోమవారం నుండి యిప్పటివరకూ శ్రీ పంత్‌కు స్మృతి తిరిగి రాలేదు.

పంత్ అనారోగ్యస్థితి పట్ల తన తీవ్ర విచారాన్ని వెల్లడిస్తూ ఎలిజబెత్ రాణి నేడు బొంబాయినుండి ప్రధాని నెహ్రూకు ఒక సందేశం పంపింది. నేడు రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్, ఉప రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ ప్రభృతులాయనను చూశారు. జబల్పూరు నుండి తిరిగివచ్చిన ఇందిరా గాంధి, సాదిఖ్ అలీలు కూడా పంత్ ఇంటికి వెళ్ళి ఆయన ఆరోగ్యాన్ని గూర్చి పరామర్శించారు.

చక్కెర పరిశ్రమ వేతననిర్ణాయక సంఘం

సిఫార్సులకు ప్రభుత్వామోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

చక్కెర పరిశ్రమ కేంద్ర వేతన నిర్ణాయక సంఘం సిఫార్సులను కొన్ని షరతులకు లోబడి భారత ప్రభుత్వం ఆమోదించిందని 23వ తేదీన ప్రకటించింది.

అందులో యీ వివరాలున్నాయి: చక్కెర పరిశ్రమలో పనిభారము గురించి పరిశీలనలు జరగాలన్న ఈ సంఘం సిఫార్సులను ప్రభుత్వం గమనించింది ఆయా వర్తాలతో సంప్రదించి ప్రభుత్వం ఈవిషయాన్ని తిరిగి పరిశీలించాలని తలపెట్టింది. ఉత్తర, మధ్యప్రాంతాలకు యీ వేతన నిర్ణాయక సంఘం సిఫార్సు చేసిన బోనస్ సూత్రాన్ని ప్రభుత్వం ఆమోదించింది. ఆయా రాష్ట్రాలు మరే సూత్రాన్నయినా అనుసరించడానికి అంగీకారం కుదిరితే, అందుకు అనుమతి యివ్వాలి.

1957 డిసెంబరులో శ్రీ బిందబాస్నిప్రసాద్ అధ్యక్షులుగా చక్కెర పరిశ్రమను వేతననిర్ణాయక సంఘాన్ని ప్రభుత్వం నియమించింది. 1960 డిసెంబరు 7వ తేదీన ప్రభుత్వం ఆ సంఘం నివేదికను విడుదల చేసింది.

వివిధ ప్రాంతాలలో మొత్తము కనీస వేతనాలు విభిన్న తరహాలుగా వున్నా, ప్రాథమిక కనీస వేతనాలు రు- 60-1 65 వుండాలనీ, మిగిలినది కరువుభత్యంగా పరిగణించ బడాలని యీ సంఘం సిఫార్సు చేసింది. వేతనాలు నిర్ణయించేదుకుగాను ఆసంఘం దేశాన్ని నాలుగుభాగాలుగా విభజించినది. ఉత్తర, దక్షిణ, మహారాష్ట్ర, మధ్యప్రాంతాలు 1960 నవంబరు 1వ తేదీనుంచి యీ సిఫార్సులు అమలులోకి రావాలనికూడా ఆ సంఘము సూచించింది.

భారతసాంఘిక సేవా మహాసభ

ఆధ్వర్యాన ఈ నెల 25, 26, 27 లో యిక్కడ ఎగ్జిబిషన్ గ్రౌండ్లలో మూడు కార్యక్రమాలు నిర్వహించబడతాయి. వీటితో ప్రత్యేక ప్రదర్శనాలు జరుగుతాయి. ఈ ప్రదర్శనాలలో దిలీప్‌కుమార్, రీటాదేవి తదితరులు పాల్గొంటారని తెలుస్తున్నది ఎగ్జిబిషన్‌లో రోజూ ఈకార్యక్రమం సా॥ 4 గంటలకు ప్రారంభమవుతుంది రాత్రి 7 నుంచి 9 వరకు వినోద ప్రదర్శనం జరుగుతుందని తలంచబడుచున్నది.

లఘుపారిశ్రామిక వేత్తల ఇబ్బందులు

హైదరాబాదు ఫిబ్ర 24

అఖిలభారత లఘుపరిశ్రమలబోర్డు ముడి పదార్థాల ఉపసంఘం సభ్యులు ముడి పదార్థాల సరఫరా విషయంలో లఘుపారిశ్రామిక వేత్తలు ఎదుర్కొనుచున్న కష్టములను, సమస్యలను పరిశీలించుటకు వివిధ ప్రాంతాలను పర్యటిస్తూ మొన్న ఇచటికి వచ్చారు. ఈ సభ్యులు నిన్న సనత్‌నగర్ పారిశ్రామిక క్షేత్రంలో లఘుపారిశ్రామిక వేత్తలతో చర్చలు జరిపారు. ఈ సందర్భమున రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యశాఖ డైరెక్టర్ శ్రీ అనిల్ డే కూడ అచట ఉన్నారు.

కొన్ని రకాలైన ఇనుము, ఉక్కు దిగుమతిపై విదేశీ మారకమును ప్రత్యేకించుటలో గత రెండు సంవత్సరాలనుండి అనుసరింపబడుచున్న పద్ధతి పారిశ్రామికంగా వెనుకబడియున్న ఆంధ్రప్రదేశ్‌లో నూతన పరిశ్రమలను స్థాపించుటకు దోహదకారిగా లేదని పై ఉపసంఘమునకు తెలుపబడింది. లఘుపరిశ్రమల కోటా క్రింద ఆంధ్రప్రదేశ్‌కు ప్రస్తుతం ఉక్కు, ఇతర ముడి పదార్థాలు చాలా తక్కువగా ప్రత్యేకింపబడినందున పారిశ్రామిక క్షేత్రముల అవసరాలకు సరిపోవుటలేదని కూడ వారికి చెప్పబడింది. కోటాలోనున్న దానికన్నా ఉక్కు తక్కువగా లభింపచేయబడుచున్నదని, కొన్ని సందర్భాలలో ఒక సంవత్సరము తర్వాత కూడ పదార్థాలు సరఫరా చేయబడలేదని, కోటాలో ప్రత్యేకించబడిన దానిలో 15 నుండి 30 శాతంవరకే ప్రస్తుతం లభ్యమవుచున్నదని ఉక్కు విషయంలో అవసరమున్న దానిలో 8 శాతం మాత్రమే లభించుచున్నదని పారిశ్రామిక వేత్తలు ఉపసంఘ సభ్యులకు తెలిపారు.

కేంద్రరైల్వేమంత్రి సందేశం

మౌలానాఆజాద్ వరంతి సందర్భంలో

హైదరాబాదు, ఫిబ్రవరి 24

కేంద్ర రైల్వేల మంత్రి శ్రీ జగజీవన్ రాం. అబుల్ కలాం ఆజాద్ వర్ధంత్యుత్సవ సందర్భంలో యిచ్చిన సందేశంలో యిలా పేర్కొన్నారు.

శ్రీ ఆజాద్ మొదటి నుంచి చివర వరకు తాను భారతీయుడననే భావంతో వుండేవారని, ఆయన స్వల్ప సంఖ్యాక వర్గాలకు చెందినప్పటికీ యావద్దేశానికే నాయకత్వం వహించే స్థాయిని అందుకొన్నారని దానికి కారణం ఆ మహనీయుని దేశభక్తి, విశాల దృక్పథమేనని శ్రీ జగజీవన రాం పేర్కొన్నారు.

కుల మత భాషాతత్వాల ప్రభావం ప్రబలిన కాలంలో మౌలానా ఆజాద్ యొక్క నిజాయితీతో కూడిన జీవిత విశేషాలు మార్గదర్శకంగా ఉపయోగపడి దేశాన్ని ప్రమాదం నుంచి తప్పించగలవని ఆయన ఆశిస్తున్నామన్నారు. శ్రీ ఆజాద్‌కు కృతజ్ఞతలు తెలుపాలంటే ఆయన ఆశయాలను లక్ష్యాలను ఆచరణలో పెట్టటమేనని కేంద్రమంత్రి శ్రీ జగజీవన్ రాం సందేశంలో సలహా యిచ్చారు.

ప్రకటన

ఇందుమూలమున సమస్త జనులకు తెలియజేయునది, 19-2-61 నాడు ఉదయం 11-0 గం॥ సమయమున చెంచారపు అనంతరెడ్డి వల్ద పాపిరెడ్డిగారు నన్ను నిర్బంధించి భయపెట్టుచూ తన పేర రు. 6300 లకు ప్రాంసరీ నోటు మరియు భానిగి దస్తావేజు సర్వే నెం. 46/వి. భూమిని రహన్ పెట్టుకున్నట్లు వ్రాయించుకొనియున్నారు. కావున యిట్టి అక్రమమైనవి చెల్లనేరవనియు మరియు అట్టి భూమిని ఎవరూకొనకూడదనియు కొన్న యెడల నేను జరుపు చట్టబద్ధమైన చర్యలకు వారే బాధ్యులగుదురని తెలుపనైనది.

ఇట్లు

డాక్టర్ సి. ఆర్. రెడ్డి,

జనగామ.

వేలం అమ్మకం

గ్యారిజన్ ఇంజనీర్, సికింద్రాబాద్ వారి ఉత్తరువు ప్రకారం దిగువ నుదాహరించిన వస్తువులు ఇ/ఎమ్. యార్డ్ ఎమ్ ఇ ఎస్. సికింద్రాబాద్, హెడ్ క్వార్టర్స్ నందు 1-3-1961 బుధవారం ఉ॥ 10—0 గం॥ బహిరంగ వేలములో అమ్మబడును. యు/ఎస్ ఫర్నీచర్, పంఖాలు, ఎలక్ట్రిక్ మీటర్లు, హాట్ మీటర్లు, బిల్డింగ్ మున్నగునవి గలవు. పూర్తి వివరములకు:

ఆర్. ఎస్. క్రిష్ణన్ & కంపెనీ,

గాంధీవిల్లా, నాసిక్ రోడ్,

జిల్లా: నాసిక్; టెలిఫోన్: 462.

కార్యాలయ సంఖ్య [illegible] తేదీ [illegible]
వర్షము లేదు
(శాలివాహన శకము: 6-12-1882, 25-2-1961 శనివారము)

"దధిసారము చందంబున నధిపా! ధర్మార్థసార మగు కామరసం బధమ మను తలఁపు సుఖ సం విధాన బాహ్యమని నీ వివేకము యెఱుఁగున్."

— భారతము (శాంతి)

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35230

1961 ఫిబ్రవరి 25

శని వారము

జాతీయ సమైక్యత

రాష్ట్రపతి ప్రసంగము మీద పార్లమెంటు ఉభయసభలలో జరిగిన ప్రసంగాలు పత్రికలలో ప్రకటితమైనవి. ఈ ప్రసంగాలను గమనించినప్పుడు యించుమించుగా సభ్యులందరు ఒక్క విషయము మీద యేకాభిప్రాయము కలిగియున్నట్లు వెల్లడియగుచున్నది. మన దేశములో జాతీయ సమైక్యతాదృక్పథము పెంపొంద వలసిన ఆవశ్యకతయే యీ విషయమని గూడ యీ ప్రసంగాల ధోరణి ఋజువు చేయుచున్నది. అన్ని రాజకీయ పక్షాల ప్రతినిధులు కొన్ని రోజులక్రింద మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ ప్రాంతమున జరిగిన సంఘటనలను ఒక వర్గము వారు మరొకవర్గమువారి మీద పరస్పరము గావించిన దౌర్జన్య చర్యలను తీవ్రముగా ఖండించియున్నారు. ఈసంఘటనదేశములోని విజ్ఞులకు మిక్కిలి ఆందోళన కలిగించినదని యిందువలన స్పష్టమగుచున్నది.

మధ్యప్రదేశ్‌లోజరిగిన సంఘటనలు మన దేశీయులకు తీవ్రమైన హెచ్చరికగా నున్నవి. దేశములో మతవిద్వేషము ప్రచ్ఛన్నముగా వ్యాప్తిజెందుచున్నదని యీ సంఘటనలు తెలుపుచున్నవి. భారతదేశానికి స్వాతంత్ర్యము రాకపూర్వము జరిగిన మత విద్వేష పూరితమైన శక్తుల విజృంభణము మనము మరచిపోజాలము. పదమూడు సంవత్సరాల క్రింది స్వాతంత్ర్య ప్రాప్తి మరియు దేశవిభజన, తత్ఫలితమైన రక్తపాతము తలచుకొన్నచో యీ నాటికిని ఒడలు జలదరించుచున్నది. నౌఖాలీలో జరిగిన మానవ మారణహోమము ఆ సందర్భమున ఆప్రాంతములలో కాళ్లు బొబ్బలెక్క, కొద్దిమంది అనుచరులతో రాత్రింబవళ్లు సంచారము గావించి, గాంధీ మహాత్ముడు చేసిన తపస్సు అందరికీ తెలిసియే యున్నది. ఇంతజరిగిన తరువాత గూడ యీ నాటి పరిస్థితులను గమనించినప్పుడు మనదేశములో మత విద్వేషపూరితశక్తుల విజృంభణ అంతరించకపోవుట అత్యంత సంతాపకరమైన సంగతి.

మత విద్వేషముతో పాటు, సరిక్రొత్త విద్వేషాలు మరికొన్ని దేశములో వ్యాప్తిజెందుచున్నవి. కొంతకాలము క్రింద అస్సాం ప్రదేశ్ లో చెలరేగిన భాషా విద్వేష ఫలితమైన దౌర్జన్యకాండ యెంత బీభత్సమునకు కారణభూతమైనదో అందరికీ తెలిసిన విషయమే. కులతత్వాల ప్రభావము గూడ దేశములో నానాటికి అభివృద్ధి చెందుచున్నదని చెప్పుటకు యెన్ని నిదర్శనాలనైనను చూపించవచ్చును. ప్రాంతీయ విభేదాలు రెచ్చగొట్టబడు ఉదాహరణలు గూడ మనకు కనుపించుచున్నవి. ఈ విభేదాలన్నింటిని సకాలములో అరికట్టక పోయినచో, మనదేశానికి తీవ్ర ప్రమాదము కలుగగలదని నిస్సందేహముగా చెప్పవచ్చును. వెలుపలి శత్రువులకన్న ఇంటిలోని శత్రువులే యెక్కువ హానిని కలుగజేయగలరు. ఇంటిలోని శత్రువులైన యీ విభేదాలను తొలగించుటకు గట్టి ప్రయత్నాలు జరుగవలసి యుండును. మన దేశము యొక్క భవిష్యత్తు యీ ప్రయత్నాల మీద, వీని విజయము మీదనే ఆధారపడియున్నది.

గడచిన కొన్ని సంవత్సరాలలో మనదేశము వివిధ రంగాలలో అభివృద్ధి గాంచినది. ఆ అభివృద్ధి సాధారణమైనదికాదు. భవిష్యత్తులో బ్రహ్మాండమైన అభివృద్ధి ప్రణాళికలను అమలుగావించి, దేశమును సౌభాగ్యవంతముజేయుకృషిలో మనము నిమగ్నులమై యున్నాము. ఈ తరుణములో విచ్ఛిన్నకరశక్తులు తలయెత్తి, మన ఆర్థిక సామాజిక వ్యవస్థకు హానికరమైన పరిణామాలకు కారణభూతమైనచో యీ అభివృద్ధి యంతయును బూడిదలోపోసిన పన్నీరు కాగలదు. ఈ విచ్ఛిన్నకర శక్తులను కొన్ని సందర్భాలలో కొందరు రాజకీయ నాయకులు తమ అధికార దాహమును దీర్చుకొనుటకు వినియోగించుకొనుచున్నారని గూడ చెప్పబడుచున్నది. ఇది మిక్కిలి శోచనీయమైన సంగతి. దేశమునకు యీ శక్తుల వలన కలుగగల ప్రమాదమును గమనించి, వీనిని అధికారమునకై జరుగు పెనగులాటలలో వినియోగించుకొనుమనస్తత్వమును యీ రాజకీయనాయకులు వదలి పెట్టవలసియుండును. విచ్ఛిన్నకరశక్తుల దుష్ప్రభావమునుండి దేశమును రక్షించు బాధ్యత సామాజిక సాంస్కృతిక సంఘాలమీదగూడ గలదని యీ సందర్భమున మనము గుర్తించవలసియున్నది. ప్రభుత్వ స్థాయిలో, రాజకీయ స్థాయిలో మాత్రమే తీసికొనిన చర్యలవలన యీ విద్వేషములు అంతరించజాలవు. ప్రభుత్వ స్థాయిలో, రాజకీయ స్థాయిలో దీసికొను చర్యలకు సామాజిక-సాంస్కృతిక సంఘాల సహకారము మిక్కిలి అవసరమై యుండును. సమస్త భారత దేశము యేకజాతి యను భావమును పెంపొందించుటకు అన్ని రంగాలలోను సంపూర్ణమైనకృషి జరుగవలసి యుండును. జాతీయ సమైక్యత మన దేశాభివృద్ధికి ప్రధాన ప్రాతిపదిక యను సత్యమును దేశీయులు గ్రహించి అందుకు అనుగుణముగా తమ పౌర ధర్మములను నెరవేర్చవలసి యుండును.

పొన్నాల గ్రామ పంచాయతీ ఎన్నికలు

సిద్దిపేట, ఫిబ్రవరి 28

సిద్దిపేట తాలూకా పొన్నాల గ్రామసర్‌పంచ్ ఎలక్షన్ ఈనెల 20వ తేదీన జరిగినది. పోటీలేకుండ కాంగ్రెసు వారుదు ఏకగ్రీవముగా ఆరు సీట్లు సంపాదించుకొనిరి. కమ్యూనిస్టులు తరుపున ఆరుసీట్లకు పోటీ జరిగి మళ్ళీ నామినేషన్ డబ్బులు వాపసు తీసుకొనిరి.

సర్‌పంచ్ శ్రీ పి. ప్రతాప రెడ్డిగారు, ఉపసర్‌పంచ్ శ్రీ వడ్ల భూషణం, గౌండ్ల నాంపల్లి, గౌండ్ల భూమయ్య, పిట్ల యెల్లయ్య (ముదిరాజు) వాటు మల్లయ్య (హరిజన).

ఆంధ్ర కేంద్రభూమి తనఖాబ్యాంకు [సలహా] బిల్లు

శాసనసభచే ప్రాంతీయ సంఘమునకు నివేదన

హైదరాబాదు, ఫిబ్ర 24

ఆంధ్ర సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు (సలహా) బిల్లు 1959 నిన్న ఆంధ్రప్రదేశ్ శాసనసభచే తెలంగాణ ప్రాంతీయ సంఘపరిశీలనకు నివేదించనైనది.

ఇకముందు సంలీనం చేయబడిన బ్యాంకు డైరెక్టర్ల బోర్డును ఆంధ్ర, తెలంగాణ జనరల్ బాడి నిర్ణయించుటకు అవకాశం యీ బిల్లు కల్పిస్తుంది

1962 డిసెంబరు 31తో అంతమగు ఆంధ్ర కేంద్ర భూమి తనఖా బ్యాంకు డైరెక్టర్ల కాలపరిమితిని ప్రాంతీయ సంఘం సూచించినట్లు 1962 జూన్ 30 వరకే పరిమితం చేయుటకు కూడ యీ బిల్లు ఉద్దేశించబడింది సంలీనం చేయబడిన బ్యాంకుడైరెక్టర్లబోర్డులో ప్రతిజిల్లా నుండి ఒకరుకాక ఆంధ్ర, తెలంగాణ ప్రాంతముల నుండి 2:1 నిష్పత్తిలో ప్రతినిధులుండాలని సలహానిచ్చిన ప్రాంతీయ సంఘమునకు యీ విషయం నివేదించబడింది.

మాజీ సైనికుల పునరావాసమునకు ప్రభుత్వం శ్రద్ధ

సైనికుల నైతికతకు దోహదం చేయగలదని జనరల్ కరియప్ప స్పష్టీకరణ

హైదరాబాదు, ఫిబ్ర 24

మాజీ సైనికుల పునరావాసమునకు ప్రభుత్వంమిక్కిలిశ్రద్ధచూపినచో సైనికుల నైతికబలము పెరుగగలదని నేడిచట పూర్వపు హైదరాబాదు రాష్ట్రమాజీసైనికుల ర్యాలీ సందర్భంగా ప్రసంగిస్తూ భారత మాజీసైన్యాధ్యక్షులు జనరల్ కె. ఎమ్. కరియప్ప అన్నారు. వీరు అఖిల భారత మాజీ సైనికుల ఫెడరేషన్ అధ్యక్షులుగ కూడ నున్నారు.

"భారత ప్రభుత్వం మాజీసైనికుల పునరావాసమునకు కొంత వరకు సహాయపడుచున్నది. ఇంకా చేయవలసిన సహాయమెంతోవుంది" అని శ్రీ కరియప్ప చెప్పారు.

హైదరాబాదు మాజీ సైనికుల సంఘాధ్యక్షులు యువరాజు ముకర్రంజా ర్యాలీకి అధ్యక్షతవహించారు. ఈ ర్యాలీలో దాదాపు 8 వేల మాజీ సైనికులు, వందలకొలది మాజీ సైనికుల విధవలు పాల్గొన్నారు.

మాజీ సైనికులంతా సుసంఘటితముగా ఉండాలని జనరల్ కరియప్ప కోరారు.

ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మయిసూర్ ప్రాంతాలలో దాదాపు 32 వేలమంది హైదరాబాదు మాజీ సైనికులు వ్యాపించి ఉన్నారని, వీరిలో ఉద్యోగంలేక కొందరు చాలీ చాలని ఉద్యోగంతోకొందరుబాధపడుచున్నారని, అందు చాలామంది సాంకేతికవిషయాలు తెలిసిన వారున్నారని, దేశ అభివృద్ధి ప్రణాళికలందు వీరిని ఉపయోగించుకోవచ్చునని సంఘ కార్యదర్శి కల్నల్ సఫ్దార్ అలీ మీర్జా ఈ సందర్భమున చెప్పారు.

సంఘ కార్యని ర్వాహక వర్గము రాష్ట్రమందలి ఎంప్లాయ్ మెంటు ఎక్స్ఛేంజి కార్యాలయాలతో, ప్రయివేటు యజమానులతో సంబంధాలు కలిగించుకొని కొంత వరకు మాజీ సైనికుల పునరావాస సమస్య తీర్చబడగలదని యువరాజు తమ అధ్యక్షోపన్యాసంలో సూచించారు.

మాజీ సైనికుల విధవలకు యువరాణి ఇజ్రా వస్త్రములను పంచారు. శ్రీమతి రోడామి స్త్రీ ధన్య వాదాలతో ర్యాలీసమాప్తమైనది.

గతసం॥లో బొగ్గుఉత్పత్తి 12.4 మి. టన్నులు

రెండవప్రణాళిక లక్ష్యాలకు 1 మి. టన్నులు తక్కువ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

జాతీయ బొగ్గు అభివృద్ధి సంస్థ ఉత్పత్తి స్థాయి గతసంవత్సరం జనవరిలో 12.4 మిలియన్ టన్నులని, ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు నిర్దేశించిన లక్ష్యాలకు ఒక మిలియన్ టన్నులు తక్కువని తేలింది. బొగ్గు ఉత్పత్తి విషయంలో సంస్థపెట్టుకొన్న గమ్యస్థానం 13.4 మిలియన్ల టన్నులని నిన్న లోకసభకు సంస్థకుచెందిన 1959-60 సం॥పు నాల్గవ వార్షిక నివేదికద్వారా వెల్లడైనది. ఈనివేదికలో ప్రభుత్వంచేసిన సమీక్షదృష్ట్యా వచ్చే కొద్దినెలలో యీ ఉత్పత్తికి సంబంధించిన 13.5 మిలియన్ టన్నులు పూర్తి అవుతాయని దానినిబట్టి మొదట పెట్టుకొన్న గమ్యం చేరడానికి వీలేర్పడుతుందని భావించబడింది. సంస్థను పునర్నిర్మించటం యిప్పట్లో జరగదని బొగ్గుఉత్పత్తిని విస్తృతంచేసేవిషయం తృతీయప్రణాళికకాలంలో ప్రభుత్వం పరిశీలించగలదని తలంచబడుచున్నది.

ఇంజనీరింగ్ డిప్లొమాల ఫలితాలు

హైదరాబాద్, ఫిబ్ర 24

1960 నవంబర్‌లో తెలంగాణ ప్రాంతమునకై రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ సంస్థచే నిర్వహింపబడిన ఎలక్ట్రికల్, సివిల్, మెకానికల్ ఆటోమొబైల్ ఇంజనీరింగ్ డిప్లొమాల ఫలితాలు యీ దిగువ ప్రకటించబడినవి.

సివిల్ ఇంజనీరింగ్ డిప్లొమా (ఎల్. సి. ఇ)

ద్వితీయశ్రేణి: 6 12 20 25 30 31 34 37 39 47 69 71 72 74 77 78 80 90 97 99 100 1 2 3 4 13 18 20 21 25 28 29 30 32 33 34 35 36 37.

తృతీయశ్రేణి: 9 23 29 35 38 41 42 44 45 63 64 65 73 88 91 93 95 98 114 19 22 23 26 39 40

ఎల్క్ట్రికల్ ఇంజనీరింగ్ డిప్లొమా (ఎల్. ఇ. ఇ.)

ద్వితీయ శ్రేణి: 141 44 60 70 76 77 83 85 86.

తృతీయ శ్రేణి: 147 62 64 66 67 68 69 72 74 75 78 79 80 84 89 96

మెకానికల్ ఇంజనీరింగ్ డిప్లొమా (ఎల్.ఎం ఇ.)

ద్వితీయ శ్రేణి: 199 220 23 24 31 32 33 34 37 38 41 56.

తృతీయ శ్రేణి: 222 26 27 29 36 39 40 44 53 59.

ఆటోమొబైలు ఇంజనీరింగ్ డిప్లొమా (ఎల్.ఏ.ఇ.)

ద్వితీయ శ్రేణి: 268 72.

తృతీయ శ్రేణి: 271 73.

ఈ దిగువ విద్యార్థులు ఒకటి లేక రెండు విషయాలలో తప్పారు. వారు తప్పిన విషయాలలో రానున్న పరీక్షలో కూర్చోవచ్చు.

సివిల్ ఇంజనీరింగ్ డిప్లొమా

ఒక విషయంలో తప్పిన వారు.

లెక్కలు 8 56 66 79 106 8 16.

కొలతలు (థీరీ) 67 మాత్రమే.

భవన నిర్మాణ వివరాలు 83 మాత్రమే.

ప్రజారోగ్యం, నీటి పారుదల 28 మాత్రమే.

ఓవర్‌సీర్స్ బాధ్యతలు, అకౌంట్సు 112 మాత్రమే.

అంచనా, కాస్టింగ్ (సివిల్) 5 7 24 87.

రెండు విషయాలలో తప్పినవారు:

లెక్కలు, అంచనా, కాస్టింగ్ (సివిల్) 3 82 275.

భవననిర్మాణ వివరాలు, అంచనా, కాస్టింగ్ (సివిల్) 10 14.

లెక్కలు, భవన నిర్మాణ వివరాలు 50 మాత్రమే.

ప్రజారోగ్యం, నీటిపారుదల, అంచనా, కాస్టింగ్ (సివిల్) 51 మాత్రమే

భవన నిర్మాణ వివరాలు, ఓవర్‌సీర్స్ బాధ్యతలు, ఖాతా 84 మాత్రమే.

ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ డిప్లొమా

ఒక విషయంలో తప్పిన వారు.

లెక్కలు 148 49 50 63 65 94.

అంచనా, కాస్టింగ్ (ఎలక్ట్రికల్) 153 73.

ఎలక్ట్రికల్ డ్రాయింగ్ నమూనా 171 మాత్రమే.

రెండు విషయాలలో తప్పినవారు:

అంచనా, కాస్టింగ్ (ఎలక్ట్రికల్) వర్క్‌షాప్ నిర్వహణ, అకౌంట్సు 151 మాత్రమే.

వస్తువుల బలము, అంచనా, కాస్టింగ్ (ఎలక్ట్రికల్) 158 90.

వస్తువుల బలము యంత్రముల థీరి 159 మాత్రమే

లెక్కలు, అంచనా, కాస్టింగ్ (ఎలక్ట్రికల్) 192 మాత్రమే.

ఎలక్ట్రికల్ టెక్నాలజీ, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ లేబొరేటరి 193 మాత్రమే.

మెకానికల్ ఇంజనీరింగ్ డిప్లొమా

ఒక విషయంలో తప్పిన వారు:

లెక్కలు 203 4.

వస్తువుల బలము 205 మాత్రమే

యంత్రములథీరి 248 మాత్రమే.

ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ 217 21.

వర్క్‌షాప్ టెక్నాలజీ - రెండవ పత్రం 225 28 30

రెండు విషయాలలో తప్పినవారు:

లెక్కలు, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ 200 11.

వేడియంత్రాలు, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ 201 మాత్రమే.

ఆటోమొబైలు ఇంజనీరింగు డిప్లొమా

ఒక విషయంలో తప్పిన వారు:

లెక్కలు 262 67.

రెండు విషయాలలో తప్పినవారు:

లెక్కలు, యంత్రముల థీరి 263 మాత్రమే

లెక్కలు, అంచనా, కాస్టింగ్ (ఆటోమొబైల్) 264 మాత్రమే.

లెక్కలు, వేడియంత్రాలు 265 మాత్రమే.

పరీక్షలందు వక్రమార్గాలవలంబించినందున దిగువ విద్యార్థుల ఫలితాలు రద్దు చేయబడినవి.

ఎల్.సి.ఇ. 1 46.

ఎల్.ఇ.ఇ. 191.

ఎల్.ఎమ్.ఇ. 210.

ఎల్.ఎ.ఇ. 261.

1961 ఏప్రిల్ పరీక్షలో చేరగోరు విద్యార్థులు మార్చి 7, 1961 వరకు పరీక్ష రుసుం చెల్లించాలి.

ఇంజనీరింగ్ డిప్లొమా పరీక్షల ఫలితాలు

కెమికల్ కమ్యూనికేషన్ డిప్లొమా

ద్వితీయశ్రేణి: 3 8 10 12 13.

ఒక విషయంలో తప్పిన వారు:

రేడియో కమ్యూనికేషన్ 2 (ట్రాన్స్‌మిషన్) 1 2 4 9 11.

మైనింగు ఇంజనీరింగు డిప్లొమా

ద్వితీయ శ్రేణి: 16 17 18 19 20 21.

1961 జనవరిలో సాంకేతికవిద్య, శిక్షణ సంస్థచే నిర్వహింపబడిన (తెలంగాణ ప్రాంత) ఇంజనీరింగ్ డిప్లొమా ప్రథమ సంవత్సరపు పరీక్షా ఫలితాలు యీ దిగువ నీయబడినవి:

ద్వితీయ శ్రేణి: 15.

తృతీయ శ్రేణి: 1 4 5 7 9 10 12 13 14 16.

ఈ దిగువ విద్యార్థులు ఒకే ఒక విషయంలో తప్పారు. వచ్చే పరీక్షలో ఆ విషయంలో మాత్రమే పరీక్షనిచ్చుటకు అనుమతింపబడుతారు. సామాన్య శాస్త్రము (వ్రాత) 2 మాత్రమే ఇంగ్లీషు 6 మాత్రమే.

పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల ఫలితాలు

సబార్డినేట్ ఆఫీసర్ల అకౌంటెంట్ పరీక్ష

హైదరాబాద్, ఫిబ్ర 24

1960 డిసెంబర్ 17 న నిర్వహింపబడిన సబార్డినేట్ ఆఫీసర్ల అకౌంటెంట్ టెస్టు ప్రత్యేక పరీక్షలో యీ దిగువ అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు:

ప్రథమ శ్రేణి: 1640 752 2057-ఎ 615-ఎ 20 804 3643 61 78 79 92 710 4792-ఇ 92-ఎఫ్ 92-ఎం 92-ఆర్ 5088 465 561 747 6479

ద్వితీయ శ్రేణి: 337 65 76 427 30 31 32 33 34 36 36-ఎ 37 83 86 89 98-ఎ 518 19 20 20-ఎ 698 945 67 75 76 77 78 78-ఎ 78-డి 1115 314 21 22 23 28 30 32 79 522 35 39 -9 51 64 68 627 60 78 84 709 25 31-ఎ 86 92 824 27 28 31 32 36 39 40 45 47 50 52 53 54 2052 349 430-ఎ 53 590 91 93-బి 95 96 605 6 6-ఎ 7 7-ఎ 8 9 ఎ 10-ఎ 10-బి 10-సి 10-డి 10-ఇ 79-ఎ 3242-ఎ 555 605 5-ఎ 6 7 16 17 21 27 28 32 34 38 50 55 59 62 64 67 71 72 79-ఎ 80 82 83 3700 1 3 4 5 6 8 817 915 16 30 32 36 4062 123 261 80 402 33 522 31 641 94 704 18 51 73 92-డి 92 జి 92-ఐ 92-కె 92-కె 92-ఎల్ 92-ఎన్ 92-క్యు 92-వి 922 23 90 5024 59 60 85 90 91 96 101 2 4 427 35 62 72 515 28 35 37 38 41 46 48 50 52 54 628-ఎ 98-ఎ 714-ఎ 15 25-ఎ 31 33 48 52 831 37 41 57 58 88 914 10 27 28 6186 89 బి 229 318 471 72 78 597 99 600 5.

ఈ దిగువ ఫలితాలు తర్వాత ప్రకటింపబడును:

975-ఎ 5726.

క్రిమినల్ జుడిషియల్ పరీక్ష

1 వ భాగము

క్రిమినల్, జుడిషియల్ పరీక్ష ఒకటవ భాగంలో యీ దిగువ అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు:

ద్వితీయశ్రేణి: 196 465 79 737 41 47 52 1542 59 2047 49 57-ఎ 63 75 89 90 728 824 35 36 37 3971 4551 66 946 5312 13 746 6198 229.

ఈ దిగువ అభ్యర్థుల ఫలితాలు ఆపివేయబడినవి:

2841 4903 5738.

రెవెన్యూ 1వ భాగము పరీక్ష

1వ భాగము రెవెన్యూ పరీక్షలో ఈ దిగువ అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు:

31 32 33 52 60 62 71 91 97 99 465 581 85-ఎ 87 92 602 996 1003 22 384 85 88 412 16 39 47 919 23 27-బి 29 31-ఎ 39 49 68 2679-ఎ 80 81-ఎ 83 88 91 700 3 4 13 14 16 17 18 3815 17 45 47 56 4327 43 46 47 51 54 87 88 91 402 4 819 27 29 38 41 47 5141 46 51 61 78 95 97 99 603-ఎ 11 17 20 28 ఎ 31 39-ఎ 41 44 46 63 64 6025 32 37 42 44 49 64 73 75 80 100 111.

దిగువ అభ్యర్థులఫలితాలు తర్వాత ప్రకటింపబడును:

57 87 1410 5641-ఎ.

కవితలో కాలానుగుణమైనమార్పు

తిరుపతివేంకట కవులవర్ధంతిసభలో శ్రీ విశ్వనాథ సత్యనారాయణ ప్రసంగం

ఖమ్మం, ఫిబ్రవరి 28

ప్రభుత్వ బహుళార్థ సాధకోన్నత పాఠశాలలో విద్యార్థి సాహితీసమితి వారి యాజమాన్యమున 9 వ తేదీన జరిగిన తిరుపతి వెంకట కవుల వర్ధంతి సభకు కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారు అధ్యక్షత వహించి "కాలానుగుణమైన మార్పు కవితలో తెచ్చిన వారు చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారు "అనిపల్కిరి.

"నన్నయ్య, తిక్కన, పోతన్న మొదలైనవారి కవితా వైభవమును కళాప్రతిభలను బాగుగా నెరింగి, తమ తరమునకు తగినట్లు కవితా ప్రపంచములో పరివర్తనము తెచ్చిన వారు మా గురుపాదులు తిరుపతి కవులు"

రామలింగని ప్రతిభను "ఉదయం బస్తనగంబు, సేతువు, హిమవ్యూహం బనుంజుట్టి రావిదితంబైన" అను పద్యములో నంద్యాల కృష్ణభూపతి చెప్పినట్లు వారు చెప్పి; అట్టివాడు రామలింగడయితే "మా గురువు అభినవ రామలింగ" బిరుదాంకుడు అని ఉపన్యసించుచు శ్రీ విశ్వనాథ వారు తమగురుపాదుల యొక్క మధురస్మృతులను అనేక ఉదాహరణలతో సభికులకు తమ తొలిపల్కులలో తెలియజేసిరి.

శ్రీ ధూళిపాళ రామమూర్తి ఎం. ఎ గారు ఉపన్యసించుచు తిరుపతి కవులు గొప్ప ప్రతిభావంతులనియు, వారి బహుముఖ పాండిత్యమపారమనియు, పదప్రయోగ కౌశలములో వారికి సాటి లేరనియు, వారు యుగప్రవర్తకులనియు ఉపన్యసించిరి. డా॥ కేతవరపు రామకోటిశాస్త్రి గారు ఉపన్యసించుచు, తిరుపతి వెంకట కవులు బహుముఖ ప్రజ్ఞాధురంధరులనియు, అందును విశ్వనాథ వారివంటి శిష్యుని సంపాదించుకొన్న చెళ్ళపిళ్ళవారి గొప్పతనము వేనోళ్ళగొనియాడదగినదనియు, తెలిపిరి.

శ్రీ పండిత ఆదిరాజు వీరభద్రరావు పంతులుగారు మాట్లాడుచు, తిరుపతి వెంకట కవుల ఆశు కవితా ప్రసంగములను, వారి అవధానములను, తామెరుంగుదునని, వారికి కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము (హైదరాబాదు) లో జరిగిన సన్మాన సభలలో తాము పాల్గొంటిమనియు, అట్టి కవి పుంగవులు, విశిష్టమైన కవితా కుటుంబమును ఆంధ్ర దేశమున నిర్మించుకొని అమరజీవులై నందుకు నేను సంతోషించుచున్నానని యు తెలిపిరి.

శ్రీ వారిరామలింగశాస్త్రి (శతావధానులు) మాట్లాడుచు తాము శ్రీ వెంకటశాస్త్రి సమక్షమున అంతేవాసినియు, వారి యనుగ్రహవిశేషమునే తాను కవినైతినియు, ఆకవిద్యయము ఆంధ్రభాషకు, ఆంధ్రజాతికి, ఆంధ్ర దేశమునకు మహోపకారము గావించెనియు, కనుకనే వారిసేవకు కృతజ్ఞతా చిహ్నముగా ఈ వర్ధంత్యుత్సవములు ఏ సంవత్సరుండి దిగ్విజయముగా జరుపుచున్నామనియు తెలిపిరి.

ఇట్టి సభల వలన విద్యార్థులలో సాహిత్య పిపాస వృద్ధియగునియు, ఈ సాహిత్య కార్యక్రమములకు చేయూతనిచ్చిన శ్రీ భాజీఅబ్దుల్ మజీద్ హెడ్‌మాస్టరుగారు ప్రశంసార్హులనియు చెప్పిరి.

శ్రీ విశ్వనాథవారు తమఅంత్యోపన్యాసములో తిరుపతి కవుల శిష్యులలో, శ్రీ రామలింగ శాస్త్రిగారు వారి వర్ధంత్యుత్సవములు అత్యంత వైభవముగా ప్రతి సం॥ జరుపుట మిక్కిలి ముదావహముగా నున్నదని తెల్పిరి.

ఆర్. నర్సయ్య (విద్యార్థి సంఘ కార్యదర్శి) తిరుపతి వెంకట కవుల రేఖాచిత్రి పటమునకు పుష్పమాలలను వేసి, అధ్యక్షులకు, ఉపన్యాసకులకు నూతన వస్త్రాలంకరణము చేసిరి. కె. రాజమౌళి (ఆంధ్ర సాహితీ సమితి కార్యదర్శి) కృతజ్ఞతాభివందనములతో సభ ముగిసినది.

నాగ్పూరు కాంగ్రెస్ తీర్మానాలు

ప్రభుత్వంచే అమలుపరచబడుచున్నవని నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

ప్రభుత్వం నాగ్పూర్ కాంగ్రెస్ తీర్మానాలను మరువ కుండుటే గాక వాటినిఅమలుపరచుచున్నదని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నిన్న లోకసభలో వెల్లడించారు.

వీటిని ఆలోచనలోనేగాక కార్యరూపంలోగూడ అనుసరిస్తున్నట్లు ఆయన అన్నారు.

రాష్ట్రపతి ప్రసంగంపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ భారత దేశములో సహకార అభివృద్ధి శీఘ్రగతిలోనే జరుగుచున్నదని, సహకార సేవ్యము సర్వీస్ సహకారాలు, ఉమ

పార్లమెంటు ప్రశ్నోత్తరాలు:

కేంద్ర ప్రభుత్వ సంస్థలలో కొత్త జీతాలస్కేళ్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23

నిన్న లోకసభలో శ్రీ ఎస్.ఎమ్. బెనర్జీ అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకముగా సమాధానం చెబుతూ కేంద్ర ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీమతి తారకేశ్వరీ సిన్హా క్రింది విషయం తెలియజేశారు.

"కేంద్ర ప్రభుత్వ సంస్థలను స్థూలముగా రెండు వర్గాలుగా విభజించవచ్చును. స్వయం పాలనాధికారంగల సంస్థలు, ప్రభుత్వ శాఖల ఆధీనములో వున్న సంస్థలు.

"వేతన నిర్ణాయక సంఘం చేసిన సిఫార్సులను అమలు జరపవలసిందని తమ అదుపులో వున్న స్వయం పాలనాధికారం సంస్థలను కోరడం సాధ్యం కాదని. అది ప్రభుత్వోద్దేశం కాదని 1960 ఫిబ్రవరి 15వ తేదీన, 1930 సెప్టెంబరు 9వ తేదీన లోకసభలో నేను చేసిన ప్రకటనలలో స్పష్టం చేయబడింది. ఇందుకు సంబంధించిన అన్ని విషయాలనూ దృష్టిలో వుంచుకుని ఆ సంస్థలే ఈ విషయాన్ని నిర్ణయించవలసి వుంది.

ఇక ప్రభుత్వ శాఖల అదుపులో వున్న సంస్థలకు సంబంధించి, ఆయా మంత్రిత్వశాఖలతోనూ లేదా ప్రభుత్వ శాఖలతోనూ సంప్రదించి వేతన నిర్ణాయక సంఘం సిఫార్సుల ప్రకారం కొత్తజీతాల స్కేళ్ళను ప్రవేశపెట్టవలసి వుంది కొత్తజీతాల స్కేళ్ళను నిశ్చరవరచి ప్రకటించడమైంది. కొత్త జీతాలను లెక్కకట్టబడాయిలు చెల్లించే పనిని త్వరితంగా పూర్తిచేయవలసిందని ఆయా అధికారులకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. చాలా మందికి బకాయిలు కూడా చెల్లించబడ్డాయి.

సంస్కృత పండితుల జాతీయ రిజిస్టరు

సంస్కృత పండితుల జాతీయ రిజిస్టరులో తమ పేర్లు కూడా చేర్చుకోవలసిందిగా కోరుతూ ఇంతవరకు 135 మంది అభ్యర్థనలు పంపుకొన్నారు. ఈ అభ్యర్థనలు యీ సంవత్సరం ఏప్రిలు మాసములో జరిగే కేంద్ర సంస్కృత సంఘ సమావేశములో పరిశీలింపబడతాయి.

శ్రీ భక్తదర్శన్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ నిన్న లోకసభలో కేంద్ర విద్యామంత్రి డాక్టరు కె.ఎల్. శ్రీ మాలి పైనమాచారము తెలియజేశారు.

డాక్టరు శ్రీ మాలి ఇంకా ఇలా అన్నారు:-జాతీయ రిజిస్టరులో చేర్చబడేందుకు సంస్కృత పండితులకు యీ క్రింది అర్హతలుండాలని కేంద్ర సంఘం వారు నిర్ణయించారు. 1. ఆ పండితుడు కనీసం ఏదైనా ఒక శాస్త్రములో ప్రవీణుడై ఉండాలి. 2. ఒక శాస్త్రం లేక శాస్త్రాలు విద్యార్థులకు కనీసం 15 సంవత్సరాలపాటు బోధించి వుండాలి 3. ఆయన ప్రముఖముగా విభాగం ప్రస్తుతం సివిలియన్ నౌకలను నిర్మించుటలేదని, నౌకానిర్మాణ కేంద్రంలో కొన్ని మార్పులు చేసిన పిదప యితర ఉత్పత్తులు చేపట్టబడతాయని శ్రీ మీనన్ చెప్పారు

నావిక ఆయుధాల ఉత్పత్తిని గూర్చి యింకొక సభ్యుడు అడుగగా మనకు కావలసిన ఆ యుధాలు దాదాపు మన దేశంలోనే ఉత్పత్తి చేయబడుచున్నాయని. ఏవో కొన్ని ప్రత్యేకమైనవే విదేశాల నుండి పొందుచున్నామని శ్రీ మీనన్ తెలిపారు

దక్షిణ రాష్ట్రాలకు ఉక్కు సరఫరా

ఆంధ్ర, మద్రాస్, కేరళ రాష్ట్రాలందు పరిస్థితులను సులభతరం చేయుటకు ఇనుము, ఉక్కు రేక్ లోడులను అవటికి పంపుటకు ఇనుము ఉక్కు కంట్రోలర్ ప్రత్యేక చర్యలను తీసుకొన్నారని నిన్న లోకసభలో శ్రీ హెచ్.సి. మాథూర్‌కు కేంద్రఉక్కు, గనులు, ఇంధనముల మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ తెలియజేశారు. కొన్ని దక్షిణ రాష్ట్రాలకుతప్ప దేశమంతటా ఇనుము, ఉక్కుసరఫరా పరిస్థితి మెరుగైనదని, ఇనుము, ఉక్కు ఉత్పత్తి అధికమవుచున్నకొలది వాటి దిగుమతి తగ్గిపోగలదనినిర్దారా స్వర్ణసింగన్నారు.

రూర్కేలాఉక్కుఫ్లాంటులో కార్మికుల పరిస్థితి విషమంగా ఉందని తాను భావించుటలేదని మరో ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు అచట పాలకవర్గముకూడలోపభూయిష్ఠమైనదనలేము. అచటి కార్మికులకు, పాలకవర్గమునకు అభిప్రాయభేదాలుండవచ్చు అని శ్రీ స్వర్ణసింగ్ చెప్పారు.

వ్యవసాయ పరికరాలను, తదితర వస్తువులను ఉత్పత్తి చేయుటకు ఉక్కు సరఫరా చేయుటలో యిబ్బందేమీ లేదని శ్రీ స్వర్ణసింగ్ తెలిపారు.

ఫించను, ప్రావిడెంట్ ఫండ్, భీమా పథకం

మద్రాస్ ప్రభుత్వంచే ప్రవేశపెట్టబడిన ఉపాధ్యాయుల త్రైవిధలాభదాయక పథకమును రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించాలని భారతప్రభుత్వము సూచించింది.

ఈ విషయాన్ని నిన్న లోకసభలో వెల్లడిస్తూ ఫించను, ప్రావిడెంట్ ఫండ్, భీమా అను మూడు విషయాలు యీ పథకంలో ఉన్నాయని, ఎయిడెడ్ పాఠశాలలకు కూడ అదివర్తింప చేయబడినదని విద్యామంత్రి డా॥ కె. ఎల్. శ్రీ మాలి చెప్పారు. ఈ పథకమును కేంద్ర పాలితప్రాంతాలలో ప్రవేశపెట్టు విషయం పరిశీలించబడుచున్నదని డా॥ మాలి వ్రాశ మూలకముగా యిచ్చిన సమాధానములో తెలిపారు.

నేపాల్‌లో భారత వ్యతిరేక ప్రచారం

నేపాల్‌లో భారతదేశ వ్యతిరేక ప్రచారం చాలావరకు తగ్గిందని నిన్న లోకసభలో శ్రీ అర్జున్ ఆరోరా అడిగిన ప్రశ్నకు డిప్యూటీ రక్షణ మంత్రిణి శ్రీమతిలక్ష్మీమీనన్ తెలియజేశారు. గత డిసెంబర్ 15న నేపాల్ ప్రభుత్వంలో మార్పువచ్చిన తర్వాత అచట భారత వ్యతిరేక ప్రచారముండినదని, ఆ విషయం నేపాల్ ప్రభుత్వ దృష్టికి తేబడిందని. నేపాల్ ప్రభుత్వం యీ విషయంలో రెండు పత్రికా ప్రకటనలుచేసి అలా చేయకుండుటకు ప్రజలకు విజ్ఞప్తి చేసిందని, అప్పటినుండి ప్రచారం తగ్గిపోయిందని శ్రీమతి లక్ష్మీమీనన్ చెప్పారు.

సభ్యులడిగిన మరికొన్ని ప్రశ్నలకు శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ తాను యీ విషయం తనతో కలిసిన నేపాల్ మంత్రులకు తెలియజేసినట్లు చెప్పారు. ఇట్టి ప్రచారం ఆదినుండే ఉన్నందున నేపాల్‌లో యేర్పడిన నూతన ప్రభుత్వం మొదట కొంతవరకు అరికట్టలేకపోయినా ప్రభుత్వం స్థిరపడిన తర్వాత తగుచర్యలు తీసుకొన్నదని ఆయన అన్నారు

నాగాల నిర్బంధంలోనున్న వైమానికులు

నాగా విప్లవకారులచే నిర్బంధింపబడిన నలుగురు భారత వైమానికదళ సభ్యులను విడిపించు ప్రయత్నాలేవీ ఫలించలేదని సర్దార్ సర్దార్ సింగ్ అడిగిన ప్రశ్నకు శ్రీమతి మీనన్ సమాధానమిచ్చారు.

నాగాల విప్లవ చర్యలు

మణిపూర్‌లో నాగజాతి వారి విప్లవ చర్యలు యీమధ్య హెచ్చినవని మొన్న లోకసభలో పండిత్ పంత్ ప్రాతపూర్వకంగా సమాధానంలో పేర్కొన్నారు గత డిసెంబర్ నుండి ఇద్దరు మణిపూర్ సాయుధులు కాల్చివేయబడినారని, గాయపడిన మరో సాయుధుడు తర్వాత మరణించాడని, అస్సాం సాయుధులు యెవరూ చంపబడలేదని ఆ సమాధానంలో ఉంది.

జబ్బల్‌పూర్‌లో శ్రీమతి ఇందిరా గాంధి

జబ్బల్‌పూర్, ఫిబ్ర 24

కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సభ్యురాలు శ్రీమతి ఇందిరా గాంధి, ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిఖ్ అలీ నిన్న ఉదయం ఇచటికి ఢిల్లీనుండి వచ్చారు. ఇచటికి రాగానే వారు నగరమందు అల్లరులు జరిగిన ప్రాంతాలను దర్శించారు.

బస్సు ప్రయాణీకులు 'క్యూ' పాటించాలి

నగరపోలీసు కమీషనర్ ప్రకటన

హైద్రాబాద్, ఫిబ 24

హైదరాబాదు నగర పోలీసు కమీషనర్ చేసిన ఒక ప్రకటనలో, యిలా అన్నారు జంట నగరాలందు రోడ్డు బస్సు ట్రాన్సుపోర్టుచే నడుపబడే బస్సులలో ప్రయాణం చేయతలచిన పౌరులు యీ క్రింది వేళలలో ఆయా ప్రదేశాలలో బస్సులు నిలుచు తావులందు క్యూ పద్ధతిని పాటించాలని కోరుయు అది వెంటనే ఆచరణలోకి తీసుకు రాబడుతున్నదని పేర్కొన్నారు.

రెసిడెన్సీ ప్రాంతంలో ఉదయం 9-11 గంటల మధ్య సాయంత్రము 4 8 గంటల మధ్య క్యూ పద్ధతి అమలు జరుపబడుతుంది ఈ మార్గాన 8, 7, 7 సి. 7 బి రూట్ బస్సులు, యీ క్రింది మార్గాల తిరుగుతాయి చార్మినార్ - రాణిగంజ్‌కు వయా నాంపల్లి మీదుగాను, అఫ్‌జల్‌గంజ్ సికింద్రాబాదు రైల్వేస్టేషనుకు వయా బషీర్‌బాగ్ మీదుగాను ముషీరాబాద్ మీదుగాను రెసిడెన్సీ నుంచి ప్రాగా టూల్స్‌ను చుట్టి రాణిగంజ్‌కు చేరుతాయి.

ఆబిడ్సు ప్రాంతంలో వచ్చిపోయే 8,7 బస్సుల కొరకు రెసిడెన్సీ ప్రాంతంలో మాదిరిగానే అదేవేళలలో పౌరులు క్యూలో నిలబడవలసి వుంటుంది.

నాంపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో బస్సులుఆగేచోట సాయంత్రం 4నుంచి రాత్రి 8 గంటలవరకు నాంపల్లి-సనత్‌నగర్‌లకు అమీర్‌పేట మీదుగా 51 బి. బస్సులో పోవువారు మాత్రం సాయంత్రం 4 నుంచి 8 గం. వరకు క్యూ పాటించాలి. చార్మినార్-రాణిగంజ్‌కు లక్డీకాపూల్‌ను చుట్టిపోవు మార్గాన 8 నెంబరు బస్సులలో పోదలచినవారు ఉదయం, 9-11గం.ల మధ్య సా॥ 4-8 గంటల మధ్య క్యూలో నిలబడి బస్సులలో యెక్కవలసి యున్నది. రాణిగంజ్ వద్ద 8, 7 బస్సులు ఎక్కి ప్రయాణించ తలచినవారు ఉదయం 8-30 నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటలవరకు క్యూను పాటించవలసి వుంటుంది.

ఈ అంశాలను వివరిస్తూ వున్న ప్రకటన ప్రతులను రోడ్డు ట్రాన్సుపోర్టు సంస్థ నోటీసు బోర్డులపై అంటించిందని పౌరుల సౌకర్యార్థం యీ యేర్పాట్లు చేయబడ్డాయని తెలుపుతూ యీ కృషికి దోహదం చేయవలసిందని బస్సులపై ప్రయాణం చేసే వారికి విజ్ఞప్తి చేయబడిందని పోలీసు కమీషనర్ తన ప్రకటనలో వివరించారు.

...—

లుముంబా అనుచరుల హత్యకు నగరంలో సంతాపసభ

సికింద్రాబాద్, ఫిబ్ర 24

కాంగో రిపబ్లిక్ ప్రధాని పాట్రిస్ లుముంబా మృతికి సంతాపం తెలుపుటకు యీనెల 19 న బూరుగు మహదేవ్ హాల్‌లో జరిగిన పౌర సభకు హైద్రాబాదు మేయర్ శ్రీ వేద ప్రకాశ్ దుసాజ్ అధ్యక్షత వహించారు.

సభలో శ్రీ రాజబహదూర్ గౌడ్, యం పి; శ్రీ వై.ఎస్ రావు, శ్రీ ఎస్ ఆర్. వెంకటేశం, శ్రీ ఎస్. సత్యనారాయణ రెడ్డి ప్రభృతులు చేసిన ప్రసంగాలలో కాంగో ప్రధానిని ఆయన అనుచరులను హత్య చేసిన వారిపై చర్యతీసుకోవాలని కోరుతూ హత్య కారణముగా మృతిచెందిన వారి కుటుంబాలకు సానుభూతిని తెలిపారు. తర్వాత సభలో సంతాప తీర్మానం చేస్తూ లుముంబా ఆయన అనుచరుల మృతికి విచారిస్తూ రెండు నిమిషాలు మౌనాన్ని పాటించారు.

—

న్యూజిలాండు నుంచి రోటరీ గ్రూప్ రాక

విజయవాడ, ఫిబ్రవరి 24

న్యూజిలాండు నుంచి వచ్చిన రోటరీ గ్రూపు ప్రతినిధివర్గ సభ్యులు 8మంది ఫిబ్రవరి 21 ఉదయం ఇక్కడకు వచ్చారు వారికి అక్లండ్‌లోని ఉన్నత పాఠశాల ప్రిన్సిపాలు శ్రీ వెస్ కోలన్ నాయకత్వం వహించారు. స్టేషన్‌లో స్థానిక రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీ మండలిక సత్యనారాయణ, కార్యదర్శి శ్రీ కల్లూరి శ్రీరామమూర్తి ఇతర సభ్యులు స్వాగతం చెప్పారు ఈ గ్రూపు సభ్యులు తర్వాత ఆంధ్ర సిమెంటు కంపెనీ, ఆకాశవాణి నిలయం, సిరిస్ కంపెనీ, కృష్ణా జేరేజి మొదలైన ప్రదేశాలు చూశారు. వీరిలో గణాంకులు, పాడి కేంద్ర నిర్వాహకులు, రసాయన శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు వున్నారు. రాత్రికి రోటరీ క్లబ్‌లో వారి గౌరవార్థం విందు జరిగింది. (స్వ.వి.)

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

ఆదివారం, ఫిబ్రవరి 26

ఎఫ్ 4 మి (740 కిలోసై)

ఉ॥ 6.30 సుప్రభాత్, 6-40భక్తి రంజని, 7 00 తె-వా, 7-15 అమరవాణి (విజయవాడనుండి కిలే) 7 30 వి వి శ్రీ ఖండే: ఖయాల్ 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్స్ ట్యూన్స్, 8.35 సుబద్ధ సంగీత్, 8-45 పిల్లలకు పాటలు, 9-00 "బచ్చోంకే లియే" 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రీజగత్, 1 00 రంగవల్లి 1-45 విరామ సంగీతం. 1.50 తె-వా, 2-00 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్, 2-10 ఉ-వా, 2-20 బాల విహారం, 3.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా, 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి" 7-00 తె-వా, 7-15 కన్నడ శ్రోతలకు, 7-30 నాటక (ఉర్దూ), 8-00 చిత్రసీమ, 8-30 డి. పాల్ పూజారి, 9-00అం-వా. 9-15 ఉ-వా. 9-30 ప్రస్తుత విషయాలు. 9-45 గులామ్ మహ్మద్ ఖాన్: 10-00 వి. వి. శ్రీఖండే, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె. 8.45 ఐదు వయోలిన్ల సమ్మేళనము, 9-30 ప్రసార సమాప్తి.

30.86మీ (9720 కిలోసై)

మ॥12-30హైద్రాబాద్ ఎవలె. 2-10 శాస్త్రీయ సంగీతం. 2-20 హైదరాబాదు ఎ వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాదు ఎ వలె. 6 15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 గాత్ర సంగీతం, 8-00 హైద్రాబాదు ఎ వలె, 9-15 "విశ్వ విద్యాలయ ఉపాధ్యాయుల సమస్యలు" 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-40భక్తి "ంజని, 7-00 తె-వా, 7-15 రఅమరవాణి" 7-30 త్యాగరాజ కృతిసమామ్నాయం. 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా 8-30 పాలవెల్లి, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కె. కృష్ణమాచారి వయోలిన్ 1-00 బాలముకుంద్. 1.30 లలిత సంగీతం, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఉభయకుశలోపరి, 7-45 లలిత సంగీతం: 8-00 దాలిపట్ట పిచ్చివారి: 9-00 అం-వా, 9-15 లలిత సంగీతం: 9-30 ప్రస్తుతవిషయాలు (ఢిల్లీ నుండి కిలే) 9-45 ఎ ఐ. ఆర్. వాద్యబృందం 10-00 కె కృష్ణమాచారి: 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

...—

చౌక దుకాణాలలో పంజాబ్ బాస్మతీబియ్యం

వాడకందార్ల సౌకర్యార్థం కార్పొరేషన్ సూచన

హైద్రాబాదు, ఫిబ్ర 23

పంజాబ్ బాస్మతీబియ్యంకొద్దికొద్దిగా మున్సిపల్ కార్పొరేషన్‌చే హైద్రాబాదులో నిర్వహించబడే చౌక దుకాణాలలో అమ్మకానికి లభిస్తాయని తెలుస్తున్నది.

ఈ బియ్యం వాడేవారు స్వంతానికి వుంచుకొనుటకు యెక్కువ సరుకు కావాలనుకొంటే కార్పొరేషను కమీషనరుకు గాని జిల్లా కలెక్టరుకు గాని తెలిపి బాస్మతీ బియ్యం పర్మిట్లు పొందవచ్చునని, ఈ బియ్యం చౌకదుకాణాలలో గాని, మున్సిపల్ కార్పొరేషను కార్యాలయంలో గాని కొనుక్కోవచ్చునని మున్సిపల్ కార్పొరేషను విడుదల చేసిన ప్రకటనలో పేర్కొనబడింది.

అమ్మకపు పన్నుకు బదులు అధిక ఎక్సైజు పన్నులు

విధించుటకు రాష్ట్ర ప్రభుత్వ విముఖత

హైద్రాబాద్, ఫిబ్ర 24

కొన్ని ప్రత్యేక వస్తువులపై తన అమ్మకపు పన్నుకు బదులుగా అధిక ఎక్సైజు పన్నులను విధించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుముఖంగా లేదని నిన్న శాసన సభలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అడిగిన ప్రశ్నకు ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రత్యుత్తరించారు.

—

స్టాన్లీ విల్లిలో 23 గురి వధ

లుముంబా, అతని అనుచరుల వధకు పతీకార చర్యలు

లియోపాల్డువిల్లే ఫిబ్ర 24

కటాంగా, కాంగోలోని పాట్రిస్ లుముంబా, అతని అనుచరులను వధించినందుకు ప్రతీకారంగా స్టాన్లీవిల్లేలో 8 మంది బెల్జియన్ సైనికులు, 15 గురు లుముంబా వ్యతిరేక కాంగో రాజకీయవేత్తలు, అధికారులు చంపబడినారని సమితి నిన్న ఇచట ధ్రువపరిచింది.

జనరల్ లుండూలా స్టాన్లీవిల్లేలో తన సైనికులను అదుపులో నుంచుటకు ప్రయత్నించుచున్నాడని, కాని బయటి వారు లుముంబాను హత్య చేసినందుకు ప్రతీకార చర్యగా పై 23 మందిని చంపారని సమితి వర్గాలు పేర్కొన్నవి.

—

లార్డ్ అట్లీకి భారతీయ సాంస్కృతిక సంబంధాల కౌన్సిల్ సభ్యత్వం

న్యూఢిల్లీ, ఫిబ్ర 24

భారతీయ సాంస్కృతిక సంబంధాల కౌన్సిల్ నిన్న లార్డు అట్లీని, 6 గురు భారతీయులను గౌరవనీయ సభ్యులుగా చేర్చుకుంది.

1949 లో యీ కౌన్సిల్ స్థాపింపబడిన తర్వాత ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ, ఉప రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, శ్రీ జాకిర్ హుసేన్, డా॥ లక్ష్మణ స్వామి మొదలియార్, కాకా సాహెబ్ కాలేల్కర్, డా॥ సునీతి కుమార్ ఛటర్జీలను ఇంతవరకు సభ్యులుగా చేర్చుకొనైనది. 15 గురు భారతీయులను, 15 గురు విదేశీయులను గౌరవనీయ సభ్యులుగా కలిగియుండుటకు కౌన్సిల్ నిబంధనావళిలో అవకాశముంది. ప్రొఫెసర్ ఆర్నాల్డు టాయంబీ (ఇంగ్లాండు) హ్యాన్స్ హెల్మ్ కౌత్ (ఇరాన్), ప్రొఫెసర్ టుక్కి (ఇటలీ), గ్లాసెనప్ప (జర్మనీ) నార్మల్ బ్రౌన్ (అమెరికా) సుజుకి (జపాన్) ఇంతవరకు చేర్చుకోబడిన విదేశీయులు

———

"మన్ననూరు" బ్లాక్ ఉపాధ్యాయుల ఎన్నికలు

మన్ననూరు, ఫిబ్ర 23

మహబూబునగరం జిల్లా, అచ్చంపేట తాలూకా, అమ్రాబాదు హైస్కూలులో ఫిబ్రవరి 12వ తేదీనాడు "మన్ననూర్" సమితి ఉపాధ్యాయ ఎన్నికలు జరిగినవి. ఈ సమితిలో మొత్తం 45 ఉపాధ్యాయులు కలరు జిల్లా కార్యదర్శి అయిన శ్రీ అహమ్మద్ బిన్ సుల్తాను ఆధ్వర్యాన ఈ ఎన్నికల కార్యక్రమము నిర్వహింపబడినది. అమ్రాబాదు హెడ్మాస్టర్ శ్రీ వెంకట్రామారావు బి. ఎ. అధ్యక్షత వహించిరి. ఎన్నికలకు ముందుగా కార్యదర్శి శ్రీ బి యస్. సత్యనారాయణ (టీచర్) తమ నివేదిక చదివి వినిపించారు. తర్వాత జరిగిన ఎన్నికలలో అమ్రాబాద్ హెడ్మాస్టర్, "పదర" గ్రామ ఉపాధ్యాయుడు శ్రీ దామోదరంగారలు ఉపాధ్యక్షులుగను అమ్రాబాదు హైస్కూలు టీచర్ శ్రీ విజ్ఞాపల్ల లక్ష్మీకాంతం గుప్త కార్యదర్శి నుశ్రీ బి.యస్ సత్యనారాయణ సహాయకార్యదర్శిగను శ్రీ ఎమ్. కె. యస్. రంగాచార్యులు కోశాధికారిగను ఎన్నుకోబడిరి. సభకు హాజరయిన ఉపాధ్యాయు లెల్లరితో "స్టేట్ టీచర్స్ యూనియన్" కు తమతమ శక్తికొలది తను, మనో, ధనములతో సహాయపడవలసిందిగా అధ్యక్షులు మనవి చేసికొనిరి. తర్వాత శ్రీ లక్ష్మీకాంతం గుప్తగారి కృతజ్ఞతాభివందనములతో సభ ముగిసినది

నేతాజీ ఉపన్యాసాలు-రచనలు

న్యూఢిల్లీ, ఫిబ 24

కేంద్ర రేడియో, సమాచారమంత్రి డా॥ బి.వి. కేస్కర్ లోకసభలోనిన్న లిఖితపూర్వకమైన సమాధానం ఇస్తూ నేతాజీ సుభాష్‌చంద్రబోసు ఉపన్యాసాలు, రచనలు సంకలనంచేసే ప్రయత్నంచేందుకు ఏర్పాటైనది.

సంవత్సరం మధ్యలో విదేశాలలోని రాయబార కార్యాలయాలద్వారా, పత్రికలద్వారా చేసిన అభ్యర్థనకు పలితంగా మారు ఆసియాదేశాలనుండి కొంత విషయసామగ్రి అందినదనీ, ఆ వస్తుసామగ్రి ప్రచురణశాఖ పంపిస్తున్నదనీ, ప్రచురణ యీసంవత్సర మధ్యలో చేపట్టడగలదని తెలియజేశారు.

సిటీ మున్సిపాలిటీ- కరీంనగర్

టెండర్ నోటీసు

దిగువ సుదాహరించిన రోడ్లకు డాంబర్ వేయుటకు కరీంనగర్ సిటీ మున్సిపాలిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌చే సీలు చేయబడ్డ టెండర్లు కోరబడుచున్నవి టెండర్లు 8-3-1961 సా॥ 4-0 గం॥ వరకు అందుటకు సంభవలేదు. మరియు టెండర్లు అదేరోజు సా॥ 4 30 కు టెండరు కంట్రాక్టరు లేక వారి ఏజంట్ల సమక్షమున తెరువబడును. లోకల్ అడ్మినిస్ట్రేటివ్ డిపార్టుమెంట్ యొక్క రిజిస్టర్డు కంట్రాక్టర్లు మాత్రమే టెండరు పంపుటకు అర్హులు.

వరుస సంఖ్య	రోడ్ పేరు	అంచనా ఖరీదు	డిపాజిట్ పైకము 2½ శాతం.
(1)	ఫారెస్టు ఆఫీసు నుండి నాగ్ నూర్ రోడ్ వరకు.	27,830/-	695/-
(2)	అమర్‌చావు యింటినుండి పెద్దపల్లి నాకా వరకు	26,550/-	664/-
(3)	ఫారెస్టు ఆఫీసునుండి హెల్త్ మ్యూజియం.	15 590/-	390/-
(4)	కలెక్టర్ ఆఫీసునుండి కోఆపరేటివ్ సొసైటి.	9 85 /-	24 /-
(5)	జాఫర్ హుస్సేన్ ఇంటినుండి అస్లామ్ మజీద్.	9,270/-	232/-
(6)	క్లాక్‌టవర్ నుండి మసూద్ అలి ఇంటి వరకు	8,860/-	222/-

(2) టెండర్ల వివరములు, కంట్రాక్టు నిబంధనలు, షెడ్యూళ్ళు మున్నగు వాటిని మున్సిపల్ ఇంజనీర్, కరీంనగర్ నుండి, దరఖాస్తుపైన మరియు పైన పేర్కొనబడిన ప్రతిపనికి కోరబడిన రుసుము చెల్లించే యెడల 6-3-1961 వరకు పొందవచ్చును.

(3) కోరబడిన డిపాజిట్ పైకము, మున్సిపల్ పద్దులక్రింద చెల్లించి చలాన్ తీసికొని టెండర్ వెంట జతపరుచవలెను. ఏ కారణము చూపక ఏ టెండరుగాని లేక పూర్తి టెండర్లుగాని నిరాకరించుటకు మున్సిపల్ కమిటీ హక్కుగలిగి యున్నది.

కరీంనగర్ తేది. 20-2-61 } ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, సిటీ మున్సిపాలిటీ కరీంనగర్.

శ్రీ వెంకటేశ్వర ఫిల్మ్స్ సమర్పించుచున్న

బి. వి. ప్రొడక్షన్స్

మాయామచ్ఛీంద్ర

దర్శకత్వం: బాబూభాయ్ మిస్త్రీ

రహత్ చిత్రా లక్ష్మి

హైద్రాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

ప్రతిరోజు 3 ఆటలు: 3 0 6-30, 9-30.

వాణి ఫిల్మ్స్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

(Sri Krishna)

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

ప్రకటన

1961-62 సంవత్సరమునకు దిగువ పేర్కొనబడిన వసూళ్ళ హక్కులు బారుషాఖా లోని హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ కార్యాలయములో 6-3-1961 మరియు తరువాత రోజులలో (ప్రభుత్వ సెలవు దినములు మినహా) వేలం వేయబడును. ఇతర అన్ని వివరములు, నిబంధనలు, షరతులను యీ కార్యాలయములోని మార్కెట్ అండ్ లైసెన్స్ శాఖలనుండి పనిరోజులలో పొందవచ్చును.

1. కసాయి దుకాణములలో వధించునట్టి పశువులపైన ఫీజు వసూలు చేయుహక్కు (మాంసము, గొడ్డు మాంసము)
2. అన్ని మార్కెట్లు మరియు కసాయి దుకాణములవద్ద సైకిల్ స్టాండ్.
3. పాన్‌పట్టి, ఉదయపునూత మరియు మోజంజాహి మార్కెట్‌వద్ద సైకిల్ స్టాండు.
4. బారుషాఖాలోని కార్పొరేషన్ కార్యాలయమునందు సైకిల్ స్టాండ్.
5. హుసేన్‌సాగర్ వద్ద థోబీఘాట్.
6. మంగళ్‌హాట్ స్థలము.
7. పురానాపూల్ సమీపమున తాడికాంపౌండ్ బయటి ప్రదేశపు కిరాయ.
8. చిరాగ్‌అలి సందులో హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కోర్టువద్ద సైకిల్ స్టాండ్, క్యాంటీన్.
9. చచ్చిపోయిన జంతువుల చర్మములు.
10. కాల్వగడ్డ, గాజీబండ, అలియాబాద్, రాజన్నబాగ్, కామాటిపూర, సయీదాబాగ్‌ల యొక్క మురికినీరు.
11. కుంటయాదగిర్ హుస్సేన్‌ఖాన్ వద్దగల సీతాఫలములమండి.
12. రామ్‌నాస్ దిల్వార్‌గంజ్, గడ్డిఅన్నారం, కిషన్‌బాగ్, లతాతలాబ్ మీర్‌జుమ్లా, అంబర్‌పేట్.

కమీషనర్

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

గమనిక:- పైన పేర్కొనబడిన ప్రకటనలో ఏవయిన మార్పులు చేయుటలేక, ఏ అంశములనైన తీసివేయుటకు హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, కమీషనర్‌గారు హక్కు గలిగియున్నారు.

దీపసంయుక్త వారము!

ప్రభాత్స్:

ఏక్ ఫూల్-చార్ కాంటే

సంగీతం: శంకర్ జైకిషన్.

తా: సునీల్‌దత్, వహీదారెహమాన్, జానీవాకర్, డేవిడ్, ధుమల్, రషీద్‌ఖాన్.

లిబర్టీ బషీర్‌బాగ్ | ప్రకాష్ మంగళ్‌హాట్. | ప్యారడైజ్ సికింద్రాబాద్

3 ఆటలు: 3-30, 6-30 మరియు 9-30.

(Nima) —శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

పందెములలో గెలుచుచున్న పదమూడవ సంయుక్త వారము

ఆనంద తరంగములలో ముంచితేల్చు అసమాన చిత్రరాజము

అన్నపూర్ణా వారి

వెలుగు నీడలు

తా॥ వాగేశ్వరరావు, సావిత్రి, రంగారావు, సూర్యకాంతం, రేలంగి, గిరిజ మొ॥

దీపక్- హైద్రాబాద్. సెలెక్ట్- లాలాగూడ.

నేడు 3 ఆటలు: 2-15, 6-15 మరియు 9-30.

(Nima) —నవయుగ రిలీజ్.

మీ వస్త్రమునకు అధిక ధరలు చెల్లించవద్దు

మీరు డబ్బు చెల్లించేముందు స్టాంపు వేయబడిన ధరను చూడండి!

ఎంపికైన వస్త్రాలకు ముద్రవేయబడిన చిల్లరధరలు

మిల్లు పేరు	వస్త్రాల వివరము	వర్గం	గ్రేడ్ నెం.	కొలతలు ఇం. గ.	చిల్లర ధర రు. న.పై.
1. ఇండియా యునైటెడ్ మిల్స్, బొంబాయి.	బ్లీచిడ్ డ్రిల్లు	బోరస్	J1679(1804)	28/29″	1.50 గజం
2. తరుణ్ కమర్షియల్ మిల్స్, అహమదాబాద్.	గ్రేషీటింగ్	,,	13504	35	0 88 ,,
3. బాంబే డైంగ్ & మాన్యుఫ్యాక్చరింగ్ లి., బొంబాయి.	బ్లీచిడ్ డ్రిల్	,,	S 779	26/27″	1.01 ,,
4. మైర్ మిల్స్ కంపెనీ లి., కాన్పూర్.	డెడ్ స్టాటి	,,	M 227	27	0.70 ,,
5. జమ్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ లి., బొంబాయి.	గ్రే కాల్డు డబ్బీ కోటింగ్	మీడియం లి.	అడ్మిరల్	26	1.09 ,,
6. సిల్వర్ కాటన్ మిల్స్ లి., అహమదాబాద్	ధోతి	,,	46	42″×8	6.63 జత
7. నూతన్ మిల్స్ లి., అహ్మదాబాద్.	సూసి	,,	43801	29	0.98 గజం
8. రాజ్‌నగర్ స్పిన్నింగ్ & వీవింగ్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ లి., అహమదాబాద్.	సి. డబ్ల్యు. కోర్డు బ్లీచిడ్ లాంగ్ క్లాత్	,,	3544	35	0.79 ,,
9. అహమదాబాద్ న్యూకాటన్ మిల్స్ బొంబాయి.	డైడ్ పాప్లిన్	,,	2216X 20	29	0.97 ,,
10. పారంగపూర్ కాటన్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ లి., అహమదాబాద్.	డైడ్ మెర్సిడైడ్ శాన్‌ఫరైజ్డ్ పాప్లిన్	మీడియం ఎ.	వసంత్	29	1.51 ,,
11. బాంబే డైంగ్ & మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ లి., బొంబాయి.	ప్రింటెడ్ షర్టింగ్	,,	58778 (2/5)	35	1.08 ,,
12. క్రౌన్ స్పిన్నింగ్ & మాన్యుఫ్యాక్చరింగ్.	గ్రే జాన్ క్వార్డ్ సారి	,,	సులోచన	44″×10	11.03 జత
13. భలాఖయా మిల్స్ కంపెని లి., అహ్మదాబాద్.	బ్లీచడ్ నాప్కిన్ ధోతి	,,	33343	43″×10	8.57 ,,
14. న్యూ నేషనల్ మిల్స్ లి., అహమదాబాద్.	బ్లీచిడ్ సి.డబ్ల్యు పి.సూసి	,,	2921	29	1.14 గజం
15. గాయక్‌వాడ్ మిల్స్ లి., బిల్లిమోరా.	బ్లీచిడ్- మెర్సిడైడ్ & శాన్‌ఫరైజ్డ్ పాప్లిన్	ఫైన్	కింగ్స్‌వే	30	1.92 ,,
16. హిమాభాయ్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెని లి., అహమదాబాద్.	అర్టు జాక్ సారి	,,	201/10	44″×10	12.80 జత
17. స్వదేశీ మిల్స్ కంపెనీ లి., బొంబాయి.	సాటిన్	,,	P423M	35	2.95 గజం
18. అరుగామిల్స్, అహమదాబాద్.	నాప్కిన్ ధోతి మెర్సిడైడ్	సూపర్ ఫైన్	4053	51″×9	15.87 జత
19. అహమదాబాద్ జూపిటర్, స్పిన్నింగ్ వీవింగ్, మాన్యుఫ్యాక్చరింగ్ కంపెని లి., అహమదాబాద్.	బ్లీచిడ్ వాయిల్	,,	36107	36	2.71 గజం
20. ఢిల్లీ క్లాత్ జనరల్ మిల్స్ కంపెనీ లి., ఢిల్లీ.	లాన్ క్లాత్ బ్లీచ్డు మెర్సిడైడ్	,,	09/7505	34/35″	1.57 ,,

గమనిక:- స్టాంపు చేయబడిన ప్రకారము ఎక్సైజ్‌డ్యూటీ మరియు ఆక్ట్రాయ్, ఎక్కడనయితే వర్తించునో అక్కడ అదనముగావుండి చిల్లర అమ్మకమునకు కలుపబడును.

నోటు:- ఎక్కడనయితే స్టాంపు ధరకు దొరకదో లేక స్టాంపు ధరకంటె ఎక్కువధర కోరబడునో అట్టి వాటిని వెంటనే చెక్స్‌టైల్ కమిషనర్ (ఎకనమిక్స్ బ్రాంచి, కంప్లెయింట్ సెల్) 3వ ఫ్లోర్, అహమదాబాద్ హౌస్, విలింగ్టన్ రోడ్, బల్లర్డ్ ఎస్టేట్, బొంబాయి-1. నాకు రిపోర్టు చేయవలెను.

"మీరు వస్త్రముల కొనేటప్పుడు ఉపయోగము కొరకు యీ ప్రకటనను మీవద్ద జాగ్రత్త చేసి వుంచుకోండి ఇతరధరల ప్రకటన తరువాత చేయబడును.

చెక్స్‌టైల్ కమిషనర్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా బొంబాయి చే యివ్వబడినది.

DA- 60/727

18 వ సంయుక్త వారం
ఎ. వి. ఎమ్స్
బిందా
(హిందీ)
తా॥ బాలరాజ్ సహాని, పద్మిని, జగ్‌దీప్, దేవిడ్, విజయచౌదరి, ఓంప్రకాష్, మినోముంతాజ్.
ప్రభాత్
హైదరాబాద్
3 ఆటలు: 2-45, 6-15, 9-30.
—కర్నాటక్ ఫిల్మ్స్ విడుదల.
[Bahar.]

14 వ సంయుక్త వారము
మహత్తర పౌరాణిక చిత్రము
ఎన్. ఎ. టి. వారి
సీతారామ కళ్యాణమ్
(తెలుగు)
తా॥ ఎన్. టి. రామారావు, కాంతారావు, సరోజాదేవి, గుమ్మడి, నాగయ్య.
నిర్మాత: ఎన్. త్రివిక్రమరావు.
కమల్- హైదరాబాద్ రాజేశ్వర్- సికింద్రాబాద్
3 ఆటలు: 2-0, 5-45, 9-30 గం॥
7 వ వారం:
రాజరాజేశ్వరి- వరంగల్ సుందర్- ఖమ్మం
3 వ వారం: అశోక్- నిజామాబాద్
(Trupix) —ఈస్టుఇండియా విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి
రాజ్ కపూర్స్
జిస్‌దేశ్ మేగంగాబహతీహై

తా॥ రాజ్‌కపూర్, పద్మిని, ప్రాణ్, చంచల్, లలితాపావర్, రాజ్ మెహర, నయాంపల్లి, సులోచన ఛటర్జీ, నానాపాసికర్, తివారి.
దిల్‌షాద్ హైద్రాబాద్. మినర్వా సికింద్రాబాద్.
రెండు థియేటర్లలోను, నేడు, రేపు 4 ఆటలు: 10-0, 2-0, 5-45, 9-15.
దిల్‌షాద్‌లో ఉదయము 11-0 నుండి 1-0 గం॥ వరకు అడ్వాన్సుబుకింగ్.
మినర్వాలో ఆటల సమయమున అడ్వాన్సు బుకింగ్.
గమనిక:- మినర్వాలో మొదటి వారము స్త్రీలకు ప్రత్యేక వసతిలేదు.
కాంప్లిమెంటరీలు పూర్తిగా చెల్లనేరవు.
మరియు ప్రకాష్ దీపక్ లిబర్టీ
గుల్బర్గా. లాతూర్. నాందేడ్.
(Nima) డిస్ట్రిబ్యూటర్స్:- దిల్‌షాద్ (ప్రయివేట్) లిమిటెడ్.

పంజాబుకు చెందిన జలందర్ జిల్లా చాక్కలాన్ గ్రామానికి చెందిన కట్టడాల కార్మిక సహకార సంస్థ సభ్యులు వాగునీటి ప్రవాహపు తాకిడి ప్రక్కపొలాలకు తగులకుండా యేర్పాట్లు చేస్తున్న దృశ్యం.

ప్రతి తాలూకాలో కనీసం ఒక భూమి తనఖా బ్యాంకు

స్థాపించు ప్రయత్నాలు జరుగుచున్నట్లు శాసనసభలో సహకార మంత్రి వెల్లడి

హైద్రాబాదు, ఫిబ్రవరి 24

అవసరమున్న రైతులకు అప్పులను ఇచ్చు సౌకర్యార్థం ప్రతి తాలూకాలో కనీసం ఒక సహకార భూమి తనఖా బ్యాంకును స్థాపించు ప్రయత్నాలు జరుగుచున్నవని నిన్న ఆంధ్రప్రదేశ్ శాసన సభలో సహకార మంత్రి శ్రీ కె. చంద్రమౌళి చెప్పారు.

"ఆంధ్ర సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు"చే జారీ చేయబడిన డిబెంచర్లు గ్యారంటీ మొత్తమును అడిబెంచర్లు కాకరు. 10 కోట్ల వరకు రాష్ట్ర ప్రభుత్వం పెంచవచ్చని సూచిస్తూ ప్రతిపాదించిన తీర్మానంపై మాట్లాడుచూ శ్రీ చంద్రమౌళి పైవిషయం తెలిపారు. అట్టి డబ్బును బ్యాంకు సమయాను సారంగా తిరిగి వసూలు చేసుకుంటుంది. డిబెంచర్ల కాలపరిమితి అవి జారీచేయబడిన తేదీ నుండి 25 సంవత్సరాలకు మించకూడదని వాటిపై వడ్డీ సంవత్సరమునకు 5 శాతము చాటకూడదని కూడా ఆ తీర్మానంలో పేర్కొనబడింది.

తీర్మానముపై కొద్ది కాలము చర్చ జరిగిన తర్వాత ఆమోదించబడింది. రాష్ట్రంలో భూమి తనఖా బ్యాంకులు అధిక సంఖ్యలో స్థాపింపబడాలని చర్చలందుపాల్గొన్న సభ్యులు పలువురు సూచించారు. ప్రతి తాలూకాలో కనీసం ఒక బ్యాంకు నైనా స్థాపించాలని వారుకోరారు.

శ్రీ ఆర్. ఎల్. ఎన్. దొర (కాం) మాట్లాడుచూ గ్రామీణ ఋణ విషయాలను శీఘ్రంగా సర్వే చేయుట మొదలు పెట్టాలని, రైతుల ఆర్థిక అవసరాలను చాలా వరకు తీరుస్తూ బ్యాంకులు మిక్కిలి ఉపయోగపడునట్లు వాటిని విస్తృతీకరించాలని సలహానిచ్చారు.

ప్రస్తుతం అనుసరింపబడుచున్న పద్ధతుల వలన అప్పులను యిచ్చుటలో జాప్యం జరుగుచున్నదని కొందరు సభ్యులు తమ వ్యతిరేకతను తెలుపుతూ యీ పద్ధతులను సులభతరం చేయాలని కోరారు.

వ్యవసాయ ఋణసహాయశాచట్టం క్రింద విధించబడిన ఆరుబాతిత శాతం కన్నా భూమి తనఖా బ్యాంకులు హెచ్చువడ్డీని వసూలు చేయుచున్నవని శ్రీ వి. విశ్వేశ్వరరావు (కమ్యూ) అన్నారు.

ప్రతి బ్లాక్ ప్రాంతములో ఒక బ్యాంకును స్థాపించాలని శ్రీ బసవ మానయ్య (స్వ) సూచించారు.

స్వతంత్ర పార్టీనాయకుడు శ్రీ పి. రాజగోపాల్ నాయుడు మాట్లాడుచూ భూమి వెలను నిర్ణయించునపుడు ప్రస్తుతరీతి యిష్టము వచ్చినట్లు ప్రవర్తించక మదుపుపెట్టబడు భూమి వెల బజారు ధరపై నిర్ణయించాలని కోరారు.

రైతుల అప్పు సమస్యలను తీర్చుటకు బ్యాంకులను విస్తృతంచేయాలని శ్రీ ఎల్. లక్ష్మణ్ (కాం) చెప్పారు.

కేంద్ర భూమి తనఖా బ్యాంకుచే జారీచేయబడిన డిబెంచర్లపై 4 న్నర శాతమునకు మించకూడదని శ్రీ వావిలాల కోరారు. ఈ విషయములో ఆయన తెచ్చిన సవరణ వీగిపోయింది.

ఈ చర్చలో శ్రీ బి. రామకృష్ణరాజు, శ్రీ వి. కోదండ రాంరెడ్డి (కాం) శ్రీ నాగినేని వెంకయ్య (సిపి) కూడ పాల్గొన్నారు.

చర్చకు సమాధానమిస్తూ [illegible] రైతులకు ఋణ సౌకర్యాలు [illegible] కులు కలిగించుటకు వీలుగా [illegible] రైతులు తమ దగ్గరయున్న [illegible] డబ్బును బ్యాంకులందు డిపాజిట్ చేయాలని మంత్రి శ్రీ చంద్రమౌళి కోరారు. ఋణములను రైతులకు శీఘ్రగతిని అందజేయు పద్ధతులను సులభతరం చేయు ప్రయత్నాలు చేయబడుచున్నవని కూడ ఆయన చెప్పారు.

మద్రాస్ వినోదాలపన్ను (ఆంధ్ర ప్రదేశ సవరణ) చట్టం 1960ని సవరించుటకు, ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతం) కౌలుదారి (సవరణ) చట్టం కాలంను 1931 జూన్ 1నుండి ఒక సంవత్సరం వరకు పొడిగించుటకు రెండు బిల్లులను కూడ శాసన సభ ఆమోదించింది. మొదటి బిల్లు ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిచే ప్రతిపాదింప బడినది. దీని ప్రకారం వినోద పన్ను రాబడినుండి స్థానిక సంస్థలకు చెల్లించబడు మొత్తం 80 నుండి 90 శాతం వరకు పెంచబడింది. ఈ బిల్లునుగూర్చి శ్రీ నాగిరెడ్డి మాట్లాడుచూ పన్ను సేకరణ అధికారం స్థానిక సంస్థలకే యివ్వాలని కోరారు. ప్రత్యర్థులచే తేబడిన సవరణలు అన్నీ శాసనసభచే నిరాకరింప బడినవి.

రెండవ బిల్లును ఉపముఖ్య మంత్రి శ్రీ కొండావెంకట రంగారెడ్డి ప్రతిపాదించారు.

రెండు శాసనసభల ఉమ్మడి సెలెక్టు కమిటీముందున్న కౌలుదారిబిల్లు రాష్ట్ర మంతటికి ఉద్దేశింప బడినది. ఈ మాట్లాడిన పలువురు సభ్యులు దానిని శాసనసభలచే తొందరగా ఆమోదింప చేయాలని కోరారు.

చర్చకు సమాధానమిస్తూ దానిని శీఘ్రంగా ఆమోదింపచేయుటకు ప్రభుత్వం ఆతురత పడుచున్నదని, సెలెక్టు కమిటీ యింతవరకు పరిశీలించలేదని దాని క్రింద రైతుల కివ్వబడిన రక్షణలను పరిరక్షించుటకే ప్రస్తుత బిల్లు ఉద్దేశింప బడినదని ఉపముఖ్యమంత్రి చెప్పారు.

నిజాంపూర్-కులుకూర్ రోడ్డు

రూ. 25 వేలు మంజూరు

సదాశివపేట సమితి అధ్యక్షుని ప్రకటన

సంగారెడ్డి, ఫిబ్రవరి 24

సదాశివ్‌పేట పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ జె. రాంరెడ్డి జిల్లా సమాచార శాఖాధికారితో కలసి నిజాంపూర్, కులుకూర్ గ్రామాలలో పర్యటించారు. ఈ గ్రామాల మధ్య రోడ్డు నిర్మించేందుకు 25 వేలు రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందని సమితి అధ్యక్షులు వెల్లడించారు.

విస్తరణకార్యక్రమాలను చురుకుగా నిర్వహించేందుకు పూనుకోవలసిందని ఆయన యీ రెండు పంచాయతీలకు చెందిన సభ్యులకు సలహా యిచ్చారు.

రాష్ట్ర అభివృద్ధి శాఖ డిప్యూటీ కమిషనరు జరిపిన సభకు జిల్లా అధికార్లు, బ్లాక్ అభివృద్ధి విస్తరణ శాఖల ఉద్యోగులు పంచాయతీసమితుల అధ్యక్షులు హాజరైనారు.

మెదక్ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ నరసింహారెడ్డి అతిథులకు స్వాగతం చెబుతూ సమావేశం ప్రాముఖ్యతను [illegible] ప్రణాళిక, గ్రామ [illegible] నిరక్షరాంధ్ర ప్రాథమికవిద్య [illegible] అంశాలను గురించి సదస్సులో చర్చలు జరిగాయి.

చర్చల సమయంలో రాష్ట్ర అభివృద్ధిశాఖ డిప్యూటీ కమిషనర్ సభ్యులకు సాయపడారు. మెదక్ కలెక్టరు శ్రీ టి. ఎన్. కపూర్ సదస్సుకు [illegible] నారు.

మెసర్స్ కల్వసూర్యనారాయణ
మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు
ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, ఫిబ్రవరి 24
(క్వింటల్ ధరలు)

నానకరాంలు	54-00 56-00
గర్కలు	50-00 52-00
పాలకుర్కులు	54-00 56-00
24 నంబర్లు	64-00 66-00
బంగారుతీగెలు	66-50 69-00
గుజ్జులు	55-00 56-50
గొల్లెబియ్యం	48-00 51-00
కుసుమబియ్యం	58-00 59-50
దొడ్డిబియ్యం	52-00 53-50
నంబరు [illegible]	55-0 58-00
నాంబర్లు	66-00 69-00
కొత్తనంబర్లు	60-00 65-00
నూకలు	31-00 42-00
వరంగల్ సాం. పా.	74-50 75-00
బన్సీ గోధుమలు	55-00 62-00
కుస్మలు	53-00 54-50
కందులు పెద్దవి	39-00 42-00
కందులు చిన్నవి	34-00 37-00
మినుములు	50-00 53-00
సెనగలు	46-00 47-00
బెల్లం కొ॥	32-00 36-00
పల్లు కొ॥	52-00 54-00
[illegible] కొన్నలు	36-00 42-00
[illegible] కొన్నలు	32-00 33-50
మిరపకాయలు	80-00 150-00
పసుపు	89-00 93-00
ఉల్లిగడ్డ కొ॥	15.00 17-00
[illegible] కొ॥	45-00 72-00
నల్లవులువలు	31-00 32-00
ఇల్లనువ్వులు	126-00 143-00
పప్పులు	41-00 42-00
పెద్ద కందిపప్పు	55-00 56-00
చిన్న కందిపప్పు	48-00 50-00
శనగపప్పు	58-00 59-00
పెసరపప్పు	65-00 66-00
మినుపపప్పు	69-00 70-00
ఆముదాలు	63-50 65-00
లంకపిండి	40-00 41-00
ఇలాతిదాన చి॥ 1 కి	80-00 83-00
యెర్రనువ్వులు	120-00 124-00
యెర్ర బొబ్బర్లు	52-00 54-00
అల్లం	40-00 50-00
యెల్లిగడ్డ	80-00 86-00
పల్కునూనె	203-70
ధనియాలు	86 00 95-00
పల్లికాయలు	64-000-006
శర్కరతిగోదుమలు	
లంకపప్పులు	39-00
యెర్రి గోధుమలు	42-00 46-00

పెండి, బంగారుధరలు

సముచార్ల రాఘవులుగారి చంద్రయ్య సిద్దంబర్ బజారు.
ఫోన్ నెం. 4890.

హైద్రాబాద్, ఫిబ్రవరి 24

బంగారం	140.50
అశోక్ చిపులు	140-75
సవరన్	92-0
వెండి 1 కిలు.	240-00
చిల్లర	2-44

రాకపోకలు

ఆహార, వ్యవసాయ, కార్మిక శాఖలమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి, ఫిబ్రవరి 27 వ తేదీన ఉదయం బైలుదేరి శామారెడ్డి మీదుగా కరీంనగరం జిల్లాలోని పిర్సిల్లా వెళ్ళుతారు. తరువాత వేములవాడ దేవాలయాన్నీ, జిల్లాకు కార్యాలయాన్ని సందర్శించి అదే రోజున రాత్రి హైద్రాబాదు వస్తారు.

బొల్లారం బేసిక్ ఉపాధ్యాయ శిక్షణాలయం

సికింద్రాబాద్, ఫిబ్ర 24

17 ఫిబ్ర బొల్లారం ఉపాధ్యాయ శిక్షణాలయము నూతనభవనములో ప్రవేశమునకు శ్రీజగన్నాథం (ఆర్. డి. డి.) ప్రారంభోత్సవము చేశారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. రామకృష్ణమూర్తి విద్యార్థిసంఘపు ముఖ్యమంత్రి యం. శంకరయ్య మరియు విద్యార్థినీ విద్యార్థులు ఘన స్వాగతమిచ్చారు. ముఖ్యమంత్రి పూలమాలను వేసినతరువాత శ్రీ గన్నాథంగారి అధ్యక్షతన సభజరిగినది. దానిలో ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులు మరియు ఇతర ఉపాధ్యాయులుగూడ ఉండిరి. ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు, కె. రామకృష్ణమూర్తి ఉపన్యాసము లిచ్చిరి. అధ్యక్షు ఉపన్యాసము అయిన తరువాత శ్రీ లక్ష్మణ్ జీగారి ధన్యవాదములతరువాత అల్పాహారవిందుతో కార్యక్రమము ముగిసినది.

10 వ సంయుక్త వారము
ఆర్. ఆర్. పిక్చర్స్:
ఇంటికి దీపం ఇల్లాలే
(తెలుగు)
తా॥ ఎన్. టి. రామారావు, బి సరోజ, జగ్గయ్య, ఇ. వి. సరోజ, రేలంగి, గిరిజ.
అజంతా
సికింద్రాబాద్
3 ఆటలు: 2-15, 6-00, 9-30.
(Trupix) —విజయ విడుదల.

నేడు 6-15 & 9-30
The World's Most Honored Show
52 Best Picture Awards and World-Wide Honors
MICHAEL TODD'S
Around the World in 80 days
ప్రవేశ రుసుము:
రు. 8-50, 8-0, 1-80, 0-90 న.పై.
హెచ్చుతరగతులకు అడ్వాన్సు బుకింగ్.
ఆదివారములు, సెలవు రోజులలో సా॥ 2-15 గం. మ్యాటినీలు.
కాంప్లిమెంటరీలు చెల్లవు.
ప్లాజా- సికింద్రాబాద్.
(Screen)

నేడు, రేపు
ఉదయము 10-15 గం॥ లకు
ప్రత్యేక ప్రదర్శనలు
రాజశ్రీవారి
మంచి మనసుకు మంచిరోజులు
తా॥ యన్. టి. రామారావు, రాజసులోచన, గిరిజ, రేలంగి, సూర్యకాంతం మొ॥ నటించినది.
చిత్రటాకీస్ సికింద్రాబాద్
(Nima)

నేడే సా॥ 2-30 నుండి గొప్ప విడుదల
సాహస కృత్యములతో వీనుల విందగు సంగీతము, కన్నుల పండుగైన నృత్యములతో నిండిన సాటిలేని మేటి తెలుగు చిత్రం.
పి. ఎస్. వి. పిక్చర్స్:
విప్లవవీరుడు
(తెలుగు)

తా॥ అంజలీదేవి, జెమినీగణేశన్, కమలాలక్ష్మణ్, ఎమ్. ఎన్. రాజన్, వీరప్ప, తంగవేలు.
సాగర్ మనోహర్
హైద్రాబాద్ సికింద్రాబాద్
శ్రీనివాస ప్యాలెస్
వరంగల్.
ఆటలు: 2-30, 6-00, & 9-30.
(Trupix). —ఈస్టు ఇండియా విడుదల.

Edited [illegible] Published by N. Narotham Reddy [illegible] Publication Ltd [illegible] Printing Press Hyderabad (A. P.)